# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202


తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 218 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 27 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 218 27-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## తీవ్ర అల్పపీడనంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం

### హెూం మంత్రి అనిత సమీక్ష



అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత

- తరువాయి 2లో..

# ఎన్నికల వేళ.. మహిళలకు

# నవరాత్రి కానుక

## బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం

- తొలి దశలో 75 లక్షల మంది మహిళలకు ఆర్థిక సాయం
- ఒక్కొక్కరికి 10వేలు చొప్పున రూ.7,500 కోట్లు జమ
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



బిహార్: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు.

రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని

2లో..

## రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీ

- నియోజకవర్గాల అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టిసారించాలి
- 15 నెలల్లో 4.7 లక్షల ఉద్యోగాలు కల్పించాం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. లాజిస్టిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను కేటాయించేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చలో సిఎం మాట్లాడారు. లాజిస్టిక్స్ కల్పనతో ఆర్థికాభివృద్ధి జరుగుతుందని వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా వంటి వాటిని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే రంగాలను విస్తృతం చేయాల్సి ఉందన్నారు. దేశంలో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షలు కోట్లుగా ఉందని, జిడిపిలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని సిఎం వెల్లడించారు. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందన్నారు. వస్తు రవాణా తూర్పు కోస్తా తీరంలోనే మన రాష్ట్రం కీలకంగా మారిందని, లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్స్‌లో రైలు, రోడ్డు, జలరవాణాతోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందన్నారు. మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా కార్గో రవాణా చేస్తే వ్యయం తగ్గుతుందని ఆయన తెలిపారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టిమ్‌లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, ఇందుకోసం బ్లూప్రింట్ తయారుచేసి వ్యయం తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు.

లాజిస్టిక్స్ అంశంలో మెర్స్ అండ్ మార్ఫ్ సంస్థ రాష్ట్రానికి సహకారం అందించేందుకు ముందుకొచ్చిందన్నారు. ప్రస్తుతం 3 లక్షల మంది

- తరువాయి 2లో..

## అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్

# లీగల్ యూనివర్సిటీ

2025-26 విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తాం

శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్

పరిశోధనల ప్రోత్సహానికి ప్రైవేటు వర్సిటీల సవరణ బిల్లు

నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహణకు సభ ఆమోదం

అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు వ్యక్తిగతంగా తీసుకుని ఎపికి IIULER మంజూరు చేయించారు. శాసనసభ తరపున గవర్నర్ గారికి ధన్యావాదాలు. ఈ యూనివర్సిటీని అమరావతిలో ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. దీనికి అనుబంధంగా అసోసియేట్ ఇనిస్టిట్యూషన్స్ (ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్, కన్సల్టేషన్ సెంటర్ ఫర్ కంటిన్యూయింగ్ లీగల్ ఎడ్యుకేషన్,

- తరువాయి 2లో..





## పవన్ కల్యాణ్‌కు అస్వస్థత..

### హైదరాబాద్ కు వెళుతున్న డిప్యూటీ సీఎం

నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న పవన్ కల్యాణ్

దగ్గు కూడా ఉండటంతో నీరసించిన వైనం

వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళుతున్న పవన్

అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. గత కొద్ది రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న ఆయన, మెరుగైన వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే, పవన్ కల్యాణ్ గత నాలుగు రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. జ్వరంతో పాటు తీవ్రమైన దగ్గు కూడా ఉండటంతో ఆయన నీరసించిపోయినట్లు తెలుస్తోంది. మంగళగిరిలో చికిత్స తీసుకుంటున్నప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో, హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు.

దీంతో ఆయన ఈరోజు మంగళగిరి

- తరువాయి 2లో..



## దసరా ఎఫెక్ట్...

### హైదరాబాద్-విజయవాడ హైవేపై

# పెరిగిన రద్దీ

దసరా సెలవులతో ఊరి బాటపట్టిన హైదరాబాద్ వాసులు

సొంతూళ్లకు జనం.. వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారి

పంతంగి టోల్ ప్లాజా వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు

చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల వద్ద అధిక రద్దీ

ప్రయాణికులతో కిటకిటలాడుతున్న నగరంలోని ప్రధాన బస్టాండ్లు

అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దసరా పండుగ సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తమ సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకునేందుకు

- తరువాయి 2లో..


## జిఎస్టి 2.0 ప్రయోజనాలపై

# ప్రజల్లో అవగాహన కల్పించాలి

### సిఎస్ విజయానంద్

అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

:కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై నెల రోజుల సెలబ్రేషన్స్ కార్యక్రమం,సీజనల్ కండిషన్స్,పిఎం సూర్యఘర్,కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, సోలార్,విండ్ ప్రాజెక్టులకు భూ సంబంధిత అంశాలపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం



నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్టే ఈనెల 22 నుండి అమలులోకి వచ్చిన జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు దసరా నుండి దీపావళి వరకు నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచార అవగాహనా కార్యక్రమాన్ని విజయవంతంగా

- తరువాయి 2లో..

## యోగా కోసం ప్రత్యేక పరిషత్

### విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు


అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో యోగ ప్రచార పరిషత్ (ఏపీవైపీపీ) ఏర్పాటుకాబోతుంది యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనలు ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలకు ఉపక్రమించింది. దీని ఏర్పాటుకు సుమారు రూ. 10 కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా వేశారు పరిషత్ ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి కేంద్రాలుగా ప్రచార కేంద్రాలు ఏర్పాటవుతాయి. పరిషత్ చైర్మన్ గా వైద్యారోగ్య శాఖా మంత్రి వ్యవహరిస్తారు. ఇందులో పలువురు నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. యోగా, ప్రకృతి వైద్యం, ప్రజారోగ్యం రంగాలకు చెందిన నిపుణులతో విడిగా ప్యానళ్ల కమిటీలు ఏర్పాటవుతాయి.

**విస్తృత ప్రయోజనాలే లక్ష్యంగా...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ లోని యోగాధ్యయన పరిషత్ ను ఏపీ పునర్వ్యస్థీకరణ చట్టం-2014లోని పదో షెడ్యూలులో చేర్చారు. పర్యవసానంగా, భౌగోళికంగా హైదరాబాదులో ఉన్న 4 యూనిట్లు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. దీంతో రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యం,

- తరువాయి 2లో..



https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## సినిమా టికెట్లపై రాజకీయ నాటకం

కర్ణాటక ప్రభుత్వం సినిమా టికెట్ రేట్లు రూ. 200 కు మించరాదని ఇటీవలనే నిర్ణయం తీసుకుంది. సింగిల్ స్క్రీన్‌నుంచి మల్టీప్లెక్స్‌లతోసహా అన్ని థియేటర్లలో టికెట్ ధరలు Advertisement కర్ణాటక ప్రభుత్వం సినిమా టికెట్ రేట్లు రూ. 200 కు మించరాదని ఇటీవలనే నిర్ణయం తీసుకుంది. సింగిల్ స్క్రీన్‌నుంచి మల్టీప్లెక్స్‌లతోసహా అన్ని థియేటర్లలో టికెట్ ధరలు గరిష్టంగా రూ. 200 వరకు మాత్రమే ఉండాలని నిర్ణయించింది. సామాన్య ప్రేక్షకులకు కూడా సినిమాను చూసే అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చింది. థియేటర్ల యజమానులు, నిర్మాతలకు ఈ నిర్ణయం మింగుడు పడడం లేదు. సింగిల్ స్క్రీన్ల కంటే మల్టీప్లెక్స్ నిర్వహణ ఖర్చులు అత్యధికంగా ఉంటాయని, దానివల్ల తమకు అన్యాయమే తప్ప న్యాయం జరగబోదని అభ్యంతరాలు లేవదీశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఫిల్మ్ ప్రొడక్షన్ కంపెనీలు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించడంతో టికెట్ ధరల పరిమితిపై హైకోర్టు స్టే విధించింది. ఈ విధంగా పరిమితి విధించడం సమంజసమా? అన్న సందేహం వ్యక్తం. ఎక్కడ ఏ థియేటర్‌లో ఆ సినిమా ప్రదర్శిస్తున్నారో అక్కడి సౌకర్యాలు, సాంకేతికత, థియేటర్ విధానం, కష్టమర్ల ఎంపిక తదితర అంశాలన్నీ పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. తుది తీర్పు వచ్చేవరకు రూ. 200 టికెట్ ధరల పరిమితిని అమలు చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతానికి థియేటర్లు యధావిధిగా టికెట్ ధరలు వసూలు చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించింది. దీంతో పివిఆర్, ఐనాక్స్ వంటి మల్టీప్లెక్స్ యజమానులకు, నిర్మాతలకు కాస్త ఊరట లభించింది. సినీ రంగ నిపుణులు ఈ టికెట్ ధర పరిమితి ఒక రాజకీయ చర్యగా వ్యాఖ్యానిస్తున్నారు. తక్కువ టికెట్ ధర వసూలు చేసే థియేటర్ల ద్వారా సినిమాను వీక్షించే అవకాశం కల్పించినప్పుడు, ప్రీమియమ్ స్క్రీన్ల థియేటర్లు తాము కల్పించే సౌకర్యాలు, ప్రస్తుత మార్కెట్ డిమాండ్, సీజన్, సరఫరా తదితర కారణాల ఆధారంగా టికెట్ ధర అధికంగా నిర్ణయించుకునే డైనమిక్ ప్రైసింగ్ విధానం ఉండాలని సూచిస్తున్నారు. మల్టీప్లెక్స్ థియేటర్లు తమ ప్రణాళికల్లో పారదర్శకతను కోల్పోతాయని ప్రీమియమ్ స్క్రీన్లు వెనుకబడతాయని చెబుతున్నారు. చివరకు ప్రేక్షకులకు అవకాశం కోల్పోయే పరిస్థితి వస్తుందని అంటున్నారు. అయితే కర్ణాటక ప్రభుత్వం థియేటర్లు తమ ఇష్టానుసారం అడ్డగోలుగా టికెట్ల ధరలను పెంచి ప్రేక్షకులను దోపిడీ చేసే విధానాలకు అడ్డుకట్ట వేయాలనే టికెట్ ధరలపై పరిమితి విధించిందన్నది నిస్సందేహం. అయితే ఊహించని ఈ నియంత్రణ చర్యలు ఒక కంపెనీని, భారీగా పెట్టుబడి పెట్టిన నిర్మాతలను, ప్రమోటర్లను, బ్యాంకు రుణాలను తీవ్ర ప్రమాదంలోకి నెట్టేస్తుంది. ఇందులో మైనారిటీ వాటాదారులు కూడా నష్టాల పాలయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కానీ రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి ప్రాచుర్య విధానాలను తప్పించాలి. కంపెనీలు కూడా తమంతట తాము కార్యకలాపాలను నిర్వహించుకునేలా జోక్యం చేసుకోకూడదు. అంటే ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే. ప్రభుత్వ నిర్ణయంలో 75 సీట్లు అంతకంటే తక్కువ ఉన్న ప్రీమియం స్క్రీన్ కలిగిన థియేటర్లకు టికెట్ ధరపై పరిమితి వర్తించదు. అంటే చిన్న ప్రీమియం మల్టీస్క్రీన్ థియేటర్లు తమ స్వంత విధానం బట్టి టికెట్ ధరను నిర్ణయించుకోవచ్చు. దీనివల్ల ఆ థియేటర్ల వారికి కొంత ఊరట కలిగించినట్టే. చక్కని అనుభవాన్ని పొందడానికి టికెట్ ధర ఎక్కువైనా చెల్లించడానికి ప్రేక్షకులు సిద్ధపడినప్పుడు ఒక పాయింట్ వద్ద ధరపై పరిమితి విధించడానికి గల హేతుబద్ధతను ఎగ్జిబిటర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా ఒక అంశాన్ని లేవనెత్తుతున్నారు. ఎయిర్‌లైన్ టికెట్లు కానీ లేదా హోటల్ రూమ్ ఛార్జీలు కానీ చెల్లించుకునే బాధ్యత వినియోగదారుల ప్రత్యేక హక్కుగా ఉండాలని చెబుతున్నారు. ఆ మేరకు వారు చెల్లించడానికి ఇష్టపడితే రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాలని వాదిస్తున్నారు. ప్రభుత్వాలు పౌరుల ప్రయోజనాలను రక్షిస్తున్న కొన్ని సంఘటనలు ఉన్నాయన్నది వాస్తవం. ధనిక దేశమైన ఇజ్రాయెల్ కూడా పాప్‌కార్న్ లా తీసుకొచ్చింది. మూవీ థియేటర్లు, స్పోర్ట్ వేదికలు, ఇతర థియేటర్లు, తాము విక్రయించే ఆహార, పానీయాలు కాకుండా వినియోగదారులు తాము స్వంతంగా వేరే ఏవైనా కొని తెచ్చుకుంటే అడ్డుచెప్పడానికి వీలు లేదు. దీనివల్ల థియేటర్ల యజమానులు చాలా తక్కువ ధరకు తినుబండారాలను, పానీయాలను విక్రయించే అవకాశం కలుగుతుందని ఇజ్రాయెల్ ప్రభుత్వం నమ్మకం. అయితే ఈ విషయంలో మనదేశంలో సుప్రీం కోర్టు వైఖరి మాత్రం పూర్తిగా భిన్నం. వినియోగదారులు స్వంతంగా తమ ఆహార పానీయాలను థియేటర్లలోకి తెచ్చుకునేలా అనుమతించాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వాదించినా సుప్రీం కోర్టు అంగీకరించలేదు. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమంటే వినియోగదారులు వినోదం పొందడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఓవర్ ది టాప్ (ఒటిటి) వంటి దర్శన అవకాశాన్ని చాలా మంది వినియోగించుకుంటున్నారు. ఒర్మాక్స్ మీడియా ప్రకారం దాదాపు 601 మిలియన్ మంది ఒటిటిని వినియోగిస్తున్నారు. ఈ సబ్‌స్క్రిప్షన్ చెల్లింపులు 150 మిలియన్ వరకు ఉన్నాయి. ఇది ఇంకా పెరగవచ్చు. అలాగే టివి (సిటివి) కనెక్షన్ల వినియోగదారులు కూడా 87 శాతం పెరిగారు. స్మార్ట్ టివి వినియోగదారులు 129.2 మిలియన్ వరకు ఉన్నారు. సినీ నిర్మాతలు చాలా మంది తమ చిత్రాలు వేగంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఒటిటి ద్వారానే ముందుగా రిలీజ్ చేస్తుండటం పరిపాటి అయింది. ఈ నేపథ్యంలో టికెట్ ధరలను నియంత్రించే పెద్దన్న బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం లేదని విస్తోంది.

## ఎన్నికల వేళ.. మహిళలకు నవరాత్రి కానుక

తీసుకువచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. “ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం” అని పేర్కొన్నారు. “ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. ఆయన (లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి) సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తాం” అని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. “ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోంది” అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. “ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తాం” అని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు, కోటికి పైగా జీవికా దీదీలతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీ

ఎలాంటి శిక్షణ లేకుండానే లాజిస్టిక్స్ రంగంలో పనిచేస్తున్నారన్నారు.

15 నెలల కూటమి పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని సిఎం చంద్రబాబు శాసనసభ వేదికగా వెల్లడించారు. మెగా డిఎస్‌సి ద్వారా 15,941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100, స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149, వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా 5,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు సిఎం తెలిపారు. ప్రైవేటు రంగంలో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటి, ఎంఎస్‌ఎంఇలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో కలిపి 3.48 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించినట్లు సిఎం తెలిపారు. ఉద్యోగుల వివరాలన్నింటినీ త్వరలో పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తామన్నారు.

### విశాఖలో ఏవియేషన్ యూనివర్సిటీ

విశాఖపట్నంలో ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తాము భావిస్తున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, ఆగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటి లైఫ్ సైన్సెస్ రంగాలపై దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఆపరేషనల్ ఎయిర్‌పోర్టుగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 14,966 కిలోమీటర్ల రహదారులను రూ.4,500 కోట్లతో త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు నగరాలను కలుపుతూ ఎలివేటెడ్ హైస్పీడ్ కారిడార్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. నియోజకవర్గాల్లో జరిగే జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ల ప్రాజెక్టులపై స్థానిక ప్రజా ప్రతినిధులు శ్రద్ధపెట్టాలని, అవి మనవి కావనే అభిప్రాయంతో ఆయా పనులపై అశ్రద్ధ చేయొద్దని ఎమ్మెల్యేలు, మంత్రులకు సిఎం సూచించారు. రైల్వేల్లో హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయన్నారు.

## అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ

జ్యుడీషియల్ (ట్రైనింగ్ సెంటర్) ఏర్పాటు చేయాలని నిర్ణయించామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి (IIULER), ఎపి ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లులను మంత్రి నారా లోకేష్ సభలో ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇందులో అడ్మిషన్లను కూడా 2025-26 లో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో 20శాతం రాష్ట్రంలోనే స్థానికులకే ఇవ్వాలని బిల్లులో పొందుపర్చాం. కేవలం లీగల్ ఎడ్యుకేషన్ మాత్రమే కాకుండా పిజి, పిహెచ్ డి వంటి పరిశోధనలకు కేంద్రంగా ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని మంత్రి లోకేష్ తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1986లో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ బెంగుళూరులో ఏర్పాటుచేశారు. అది భారతదేశానికి మోడల్ లా యూనివర్సిటీగా తయారైంది. 1993లో చీఫ్ జస్టిస్ కాన్ఫరెన్స్ లో అన్ని రాష్ట్రాల్లో లా యూనివర్సిటీలు ఏర్పాటుచేయాలని తీర్మానించారు. న్యాయ పరిశోధనకు మనదేశంలో మోడల్ లీగల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుచేయాలన్న లక్ష్యంతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ను ఏర్పాటుచేశారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యాన ఇప్పటికే గోవాలో IIULER ఏర్పాటుచేసింది. ఈ బోర్డులో సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు సభ్యులుగా ఉంటారని మంత్రి తెలిపారు. ఈ యూనివర్సిటీకి అమరావతిలో 55ఎకరాలను చదరపు మీటర్ రూపాయి లీజు చొప్పున కేటాయించాం. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ యూనివర్సిటీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తారు. ఇందులో రాష్ట్ర కోటా 20శాతం ఉంటుంది. అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి వచ్చినపుడు పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉంది. అందుకు అద్భుతమైన ఉదాహరణ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ISB). మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్లాల్సిన ఐఎస్ బిని చంద్రబాబునాయుడు పోటీపడి ఆనాడు హైదరాబాద్ కు తీసుకెళ్లారు. దానివల్ల హైదరాబాద్ లో ఆ ప్రాంత రూపురేఖలు మారాయి. అక్కడ విద్యనభ్యసించిన అన్ని సామాజిక వర్గాల వారు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారు. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఎపిలో ప్రతిష్టాత్మక సంస్థలను రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.

### లిగ్లోబల్ యూనివర్సిటీల రప్పించడానికే సవరణబిల్లులి

ఎపి ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లులను మంత్రి నారా లోకేష్ సభలో ప్రవేశపెడుతూ... విశ్వవిద్యాలయాల్లో హైక్వాలిటీ ఎడ్యుకేషన్, రీసెర్చి ఓరియంటెడ్, ఇండస్ట్రీ రిలవెంట్ హయ్యర్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా 11-1-2016లో ఆనాటి ప్రభుత్వం ప్రైవేటు యూనవర్సిటీ యాక్ట్ ను తీసుకువచ్చింది. ఇందులో భాగంగా గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటుకు అనుమతించాలని నిర్ణయించారు. దీనిద్వారా రాష్ట్రంలో 14ప్రైవేటు యూనివర్సిటీలు వచ్చాయి. యాక్ట్ 40, 2023ని గత వైసిపి ప్రభుత్వం అనాలోచితంగా టాప్ -100 గ్లోబల్ వర్సిటీలతో కంపల్సరీ జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉంటేనే అనుమతించాలని నిబంధన విధించింది. యుజిసి 2022లో న్యాక్ 3.0 లో కనీసం 3 గ్యాడ్యుయేట్ బ్యాచ్ లు, ఎన్ ఐఆర్ఎఫ్ టాప్ -100 ఉంటేనే జాయింట్ డిగ్రీలు ఇవ్వగలుగుతారని యుజిసి చెప్పింది. న్యాక్ అర్హత సాధించడానికి గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీలకు కనీసం ఆరు సంవత్సరాలు పడుతుంది. గత ప్రభుత్వం విధించిన నిబంధన వల్ల ఎపికి ప్రైవేటు యూనివర్సిటీలు రాలేదు, పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచంలో ఉన్న విశ్వవిద్యాలయాలను ఎపికి రప్పించాలన్న ఉద్దేశంతో జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. గ్లోబల్ స్టాండర్డ్స్ కు అనుగుణంగా ఎపిలో పెద్దఎత్తున ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించాల్నదే మా లక్ష్యం. దీనివల్ల మెరుగైన పరిశోధనలు జరగడమేకగాక స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. మన ప్రాంతంలో వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా ప్రత్యేకమైన కరిక్యులమ్ తేవడానికి దీనిద్వారా అవకాశమేర్పడుతుంది. గ్లోబల్ బెంచ్ మార్క్ కు అనుగుణంగా ఎన్ రోల్ మెంట్ రేషియో పెంచడానికి ఆస్కారమేర్పడుతుంది, ప్రైవేటు వర్సిటీల వల్ల మెరుగైన అవకాశాలు లభిస్తాయి, సింగపూర్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీని పరిశీలించాం, ఇప్పుడు సబ్జెక్ట్ స్పెసిఫిక్ యూనివర్సిటీలు కూడా వస్తున్నాయని మంత్రి లోకేష్ చెప్పారు.

### మెగా డిఎస్సీ నిర్వహణ గర్వకారణం

అదోని నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు అక్కడ ప్రజలు పనులకోసం వలసవెళ్లడం చూశాను. ఒకేరోజు వలసవెళ్లి 140వాహనాలు గమనించారు. ఆలూరు, మంత్రాలయం, ఆదోనిలో నీళ్లకోసం బిందెలు మోసుకెళ్లడం చూశాను. ప్రతి ఇంటికి కుళాయి ఇవ్వాలన్నది అక్కడినుంచి వచ్చిన ఆలోచనే. అక్షరాస్యత, ఎన్ రోల్ మెంట్, విద్యకు సంబంధించిన అంశాల్లో కర్నూలు జిల్లా వెనుకబడి ఉంది. ప్రభుత్వ విద్యను అక్కడ బలోపేతం చేయాలని, రిక్రూట్ మెంట్ చేయాలని అధికారులకు చెప్పాను. కర్నూలు జిల్లాపై ఎక్కువ శ్రద్ధ పెట్టాం. డిఎస్సీలో ఎక్కువ పోస్టులను కర్నూలు జిల్లాకే ఇచ్చాం. యువగళంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రజాప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు. ఎలాంటి ఆరోపణలకు తావీయకుండా స్పోర్ట్స్ కోటాతో సహా అన్ని రిజ్వర్వేషన్లు డిఎస్సీలో అమలుచేశాం. విద్యాప్రమాణాల మెరుగుదలకు కమిట్ మెంట్ తో పనిచేస్తాం, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తాం. మెగా డిఎస్సీ నిర్వహణ కూటమి ప్రభుత్వానికి గర్వకారణమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం రోజున బాలల అసెంబ్లీ నిర్వహణకు మంత్రి లోకేష్ ప్రతిపాదించగా, శాసనసభ ఆమోదం తెలిపింది. మంత్రి లోకేష్ మాట్లాడుతూ...గత సమావేశాల్లో బాలల అసెంబ్లీ నిర్వహణని ప్రతిపాదించా. చట్టసభల నిర్వహణపై పిల్లలకు అవగాహన ఏర్పడుతుంది. అప్పుడే సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు వస్తుంది. కేవలం హక్కులేకాదు, బాధ్యతలు కూడా ఉంటాయని బాలలకు తెలుస్తాయని అన్నారు.

## పవన్ కల్యాణ్‌కు అస్వస్థత..

నుంచి హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా, పవన్ కల్యాణ్ తన అధికారిక విధులకు ఆటంకం కలిగించలేదు. తీవ్రమైన జ్వరంతో బాధపడుతూనే సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. ఆ రోజు రాత్రి నుంచి జ్వరం తీవ్రత మరింత పెరిగినట్లు సమాచారం. అయినప్పటికీ, రెండు రోజుల క్రితం తన శాఖకు సంబంధించిన అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష జరిపినట్లు జనసేన పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. నాలుగు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో, పూర్తిస్థాయి వైద్య పరీక్షల కోసం ఆయన హైదరాబాద్ వెళుతున్నారు.

## దసరా ఎఫెక్ట్... హైదరాబాద్-విజయవాడ హైవేపై పెరిగిన రద్దీ

వెళ్తున్న ప్రయాణికులతో రహదారి కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణ సమయం పెరిగిపోతోంది. చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల వంటి ప్రాంతాల్లోనూ అధిక రద్దీ కనిపిస్తోంది. సొంత కార్లు, ఇతర ప్రైవేట్ వాహనాల్లో ప్రజలు భారీగా బయలుదేరడమే ఈ రద్దీకి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు, నగరంలోని ప్రధాన బస్ స్టేషన్లు కూడా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. పండుగ కోసం ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండటంతో బస్టాండ్లన్నీ జనంతో నిండిపోయాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారు, బస్సుల్లో ప్రయాణించేవారితో హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లే అన్ని మార్గాల్లోనూ పండుగ సందడితో పాటు ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

## జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈకార్యక్రమాన్ని ఏవిధంగా నిర్వహించాలనే దానిపై ఇప్పటికే జిఓను జారీ చేశామని ఆప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను ఆయన ఆదేశించారు.జిఎస్టి 2.0 వల్ల రాష్ట్రానికి సుమారు 8 వేల కోట్ల రూ.లు ఆదాయం తగ్గుతున్నప్పటికీ ప్రతి కుటుంబానికి 10 నుండి 15 శాతం సొమ్ము ఆదా అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జిఎస్టి 2.0ను స్వాగతించడం జరిగిందన్నారు.జిఎస్టి తగ్గింపు వల్ల ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల కార్యక్రమాన్ని అనగా అక్టోబరు 19వ తేదీ వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సిఎస్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు,పట్టణాలు, మండల,అసెంబ్లీ నియోజకవర్గ,జిల్లా కేంద్రాల్లో అవగాహనా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ బాబు ఎ మాట్లాడుతూ 5 స్లాబులుగా ఉండే జిఎస్టిని రెండు స్లాబులకు తగ్గించి జిఎస్టి 2.0 ను ఈనెల 22 నుండి అమలులోకి తేడవం జరిగిందని వివరించారు.ఆ ఒక్కరోజే దేశవ్యాప్తంగా 11 లక్షల ఆన్లైన్ ట్రాన్సాక్షన్లు జరిగాయని చెప్పారు.పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నెలరోజుల కార్యక్రమం వివరాలను తెలియజేస్తూ ఈనెల 25 నుండి 29 వరకూ ఇంటింటికీ జిఎస్టి ఫలాలు పేరిట ప్రచార కార్యక్రమంలో భాగంగా సామాన్య ప్రజలకు గృహ,నిత్యావసర వస్తువులు,ఆహారం,మందులు,విద్యా,స్టేషనరీ,బట్టలు, క్రీడా వస్తువులు,మహిళలు,పిల్లలు,రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల కలిగే లబ్దిపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.అదే విధంగా సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 6 వరకూ వ్యవసాయం మరియు ఇతర వృత్తుల వారికి అనగా వ్యవసాయ,ఉద్యాన వన,ఉపాధిహామీ కూలీలు,మత్స్యకారులు,ఆక్వా రైతులు,ట్రేడింగ్ ఎంస్ఎంఇలు,నేత,హస్త కళాకారులు,పేపరు మరియు ఫ్యాకేజింగ్,సెలూన్లు,స్పా,యోగా కేంద్రాలు,జిమ్,టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి అవగాహన,ట్రాక్టర్ ర్యాలీలు,మేళాలు,ఎగ్జిబిషన్ల నిర్వహణ చేపట్టాల్సి ఉందని తెలిపారు.అదే విధంగా అక్టోబరు 7నుండి 13 వరకూ మానవ వనరుల అభివృద్ధి మరియు డిజిటల్ సాంకేతికతకు సంబంధించి విద్య,జీవిత బీమా మరియు ఆరోగ్య బీమా,ఎలక్ట్రానిక్స్,ఎంట్రప్రెన్యూర్ షిప్పు,ఇ-కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ కి సంబంధించిన అవగాహన కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాసరచన,పెయింటింగ్ పోటీలు,జిల్లా స్థాయిలో మాన్యుఫ్యాక్చర్లు,డీలర్లచే ఎగ్జిబిషన్లు,ద్విచక్ర వాహనాల ర్యాలీలు,సెమినార్లు వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు.అక్టోబరు 14న జిల్లా,మండల,నియోజకవర్గ కేంద్రాల్లో వికాస్ విస్వాస్ - నమ్మకమైన అభివృద్ధికి సంబంధించి బిల్డింగ్,డెవలపర్స్ మరియు కనస్ట్రక్షన్ మెటీరియల్స్ పై ఎగ్జిబిషన్లు,టూరిజం హాస్పిటాలిటీకి సంబంధించి టూరిస్ట్ ఏజెంట్లు,బడ్జెట్ హోటళ్లచే సాండ్ ఆర్ట్,ఫ్లాస్ మాబ్స్ వంటివి నిర్వహించాలని చెప్పారు.15న ట్రాన్సుపోర్టు, లాజిస్టిక్స్ కు సంబంధించి చిన్న వాహనాల ర్యాలీ,16న స్పోర్ట్సు గూడ్స్,రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్ మరియు మాన్యు ఫ్యాక్చరింగ్ రంగాల్లో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన,బైక్ ర్యాలీలు వంటివి నిర్వహించాలని చెప్పారు.దీపావళి పర్వదినానికి ముందు రోజైన అక్టోబరు 19వ తేదీన నెలరోజుల కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని బాబు ఎ వివరించారు.ఈనెల రోజుల్లోను రాష్ట్ర వ్యాప్తంగా 65వేల ఈవెంట్లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈనెల రోజుల కార్యక్రమం వివరాలన్నీ వీడియో, పొటోలను వైబ్ సైట్లో పెట్టాలని చెప్పారు. అదే విధంగా ఈప్రచార కార్యక్రమం పర్యవేక్షణ విజయవంతంగా నిర్వహణకు ఎస్టి చాంపియన్స్ పేరిట జిల్లా స్థాయిలో జెసి నోడలు అధికారిగా జిల్లా జిఎస్టి చాంపియన్ గా, సంబంధిత శాఖల జిల్లా అధికారి వారి శాఖ జిఎస్టి చాంపియన్ గాను,అసెంబ్లీ నియోజవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారి,మండల స్థాయిలో ఎంపిడిఎ,మున్సిపల్ కమీషనర్,గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలో పంచాయితీ,వార్డు అడ్మిన్ కార్యదర్శి జిఎస్టి చాంపియన్ గా ఉంటారని చీఫ్ కమీషనర్ బాబు ఎ తెలిపారు.అంతేగాక ఈనెల రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రసార మాధ్యమాలు,సోషల్ మీడియా,డిజిటల్ మీడియా ప్లాట్ ఫారమ్ లు,హోర్డింగ్లు,ఇతర ఔట్ డోర్ ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 24 గంటలు పనిచేసే జిఎస్టి హెల్పు డెస్క ను జిఎస్టి కార్యాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అదే రీతిలో మిగతా కార్యాలయాల్లో కూడా ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఈసమావేశంలో ఆర్టీజిఎస్ సిఇఒ మరియు డైరెక్టర్ ఐఅండ్పిఆర్ ప్రఖర్ జైన్,నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు,జిఎస్టి అధికారులు పాల్గొన్నారు.వర్చువల్ గా జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## యోగా కోసం ప్రత్యేక పరిషత్

పరిశోధనల్ని ప్రోత్సహించేందుకు యూనిట్లు లేవు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 రాష్ట్రంలో విజయవంతంగా జరిగాయి.

### ప్రణాళికను సిద్ధం చేసిన ఆయుష్ శాఖ

యోగాంధ్ర-2025 ప్రచార సమీక్ష సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రకృతి వైద్యం, యోగా ప్రయోజనాలు, పాఠశాల విద్యలో యోగాను సిలబస్ గా ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా యోగా పరిషత్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆయుష్ అధికారులతో విపులంగా చర్చించారు. అనంతరం పరిషత్ ఏర్పాటు, కార్యకలాపాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు ఎలా ఉండాలన్న దానిపై ఆయుష్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. వార్షిక వ్యయం కింద రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేసింది. సుమారు 70 మంది వరకు సిబ్బంది. నిపుణులు అవసరమవుతారని అంచనా.

### రాష్ట్రంలో 4 ప్రచార కేంద్రాలు

సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద పరిషత్ ఏర్పాటవుతుంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి అదనంగా గ్రాంట్లు పొందే వీలుంది. ఈ పరిషత్ ద్వారా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అభ్యాసకులకు యోగా, ప్రకృతి వైద్యంపై శిక్షణ తరగతులు, పరిశోధలు జరుగుతాయి. రాష్ట్ర ప్రజల్లో యోగా, ప్రకృతి వైద్యం ప్రాధాన్యతపై అవగాహన పెంచడమే ధ్యేయంగా పరిషత్ కార్యకలాపాలుంటాయి. ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలో 26 జిల్లాలకు కలిపి విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి లలో అధ్యయన, ప్రచార కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. విశాఖపట్నం ప్రచార కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలున్నాయి. విజయవాడ కేంద్రం పరిధిలో కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలున్నాయిఒంగోలు కేంద్రం పరిధిలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలున్నాయి

తిరుపతి కేంద్రం పరిధిలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలున్నాయి.

## తీవ్ర అల్పపీడనంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంహోం మంత్రి అనిత సమీక్ష

మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం %చీణ=ఖీ, ాణ=ఖీ%, పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హోం మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పొంగిపొర్లే కాలువలు, రహదారులు దాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిధిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

## దుర్గ గుడికి నూతన పాలకమండలి.. 16 మంది సభ్యులను నియమించిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి (కనకదుర్గ ఆలయం) నూతన పాలకమండలిని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ కమిటీలో మొత్తం 16 మందిని సభ్యులుగా నియమించింది. కొద్ది రోజుల క్రితమే ఆలయ ఛైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణను నియమించిన ప్రభుత్వం, తాజాగా పూర్తిస్థాయి కమిటీని ప్రకటించింది. ఈ పాలకమండలిలో అధికార కూటమికి చెందిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులకు స్థానం కల్పించారు. సభ్యులతో పాటు మరో ఇద్దరిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం గమనార్హం. కొత్తగా నియమితులైన సభ్యులు త్వరలోనే ఛైర్మన్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేయనుంది.

# రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని దుర్గమ్మను కోరాను

**మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి**
**దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మి దేవి అవతారాన్ని దర్శించుకున్న మంత్రి అచ్చెన్న**
**ఆప్యాయంగా ప్రజలను పలకరించి, సౌకర్యాల గురించి వాకబు చేసిన మంత్రి**



అమరావతి, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దసరా ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మి అవతారంలో వెలసిన దుర్గమ్మను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు మంత్రి అచ్చెన్నాయుడు ని ఆశీర్వదించారు. ఆలయ ఈవో శీనా నాయక్ అమ్మవారి ఫొటో ను మంత్రికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దసరా మహోత్సవాలు ప్రజలందరికీ శక్తి, శాంతి, ఐశ్వర్యం ప్రసాదించే పవిత్ర వేళ. మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు పగలు-రాత్రి శ్రమిస్తున్నారు. ఆయన దూరదృష్టి, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పునాది వేస్తోంది. విద్య, వైద్య, వ్యవసాయ, పరిశ్రమ రంగాలలోనే కాకుండా ప్రతి పేద కుటుంబానికి వెలుగులు నింపే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు అని అన్నారు. అలాగే, ప్రజలు సుఖశాంతులతో జీవించాలనే ఆకాంక్షతో సీఎం చంద్రబాబు తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ఒక పథకం కాదు, అది ప్రజాసేవకు ప్రతిరూపం. ఇలాంటి నాయకత్వం ఉండటం రాష్ట్రానికి దైవకృపతో సమానం అని పేర్కొన్నారు. దసరా శక్తి పండుగ. దుర్మార్గం పై సత్యం గెలిచిన శుభసందేశాన్ని అందరికీ గుర్తు చేసే ఈ పర్వదినంలో, మనమంతా ఐక్యంగా ఉండి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుదాం అని పిలుపునిచ్చారు.



**సౌకర్యాలపై ఆరా**

నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్స్, మంచి నీరు సదుపాయాలు, ప్రసాదాలు అందుచేత, మరిన్ని సదుపాయాలను మంత్రి పరిశీలించారు. భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ ఏ ప్రాంతం నుండి వచ్చారో అడిగి తెలుసుకుని, సౌకర్యాలు ఎలా ఉన్నాయంటూ అందరిని అడిగారు. ఇబ్బంది లేకుండా వసతులు ఉన్నాయంటూ ప్రజలు సమాధానం చెప్పారు. ఆనందంగా అమ్మవారిని దర్శించుకుని, దూరప్రాంతాల వారు జాగర్తగా నివాసాలకు చేరుకోవాలని సూచించారు.

# త్వరలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభం

**లి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**లి వంద మంది బీసీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్**
**లి ఏటా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం**
**లి డీఎస్సీకి కూడా ఉచిత కోచింగ్ అందజేస్తాం : మంత్రి సవిత**
**లి మంత్రి సవితను సత్కరించిన స్టడీ సర్కిల్ ఉద్యోగులు**

అమరావతి, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు గానూ మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత తొలి విడతగా 83 మందికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందజేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు మరో బ్యాచ్ కు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ బ్యాచ్ లో వంద మంది వరకూ ఉంటారని తెలిపారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ప్రభుత్వం ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయించిందని, బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత కోచింగ్ కూడా అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో 270 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపిక కావడానికి కృషి బీసీ స్టడీ సర్కిల్ సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఎస్ కెడి వర్సిటీ అక్రమాలపై

# విచారణ కమిటీ ఏర్పాటుచేసాం



**100రోజుల్లో నివేదిక రప్పించి బాధ్యులపై చర్యలు చేపడతాం**
**యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక**
**అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్**

అమరావతి: శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్ మెంట్ లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై ఎంక్వయిరీ కమిటీ వేస్తాం, వందరోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. 7వరోజు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉంది. నిన్న ఎయులో ఒక విద్యార్థి ఫిట్స్ తో చనిపోయారు, అంబులెన్స్ ఉన్నా ఆ విద్యార్థిని కాపాడుకోలేకపోయాం. దాని వెనుక ఏదో ఉందని, కావాలని కొన్ని స్టూడెంట్స్ యూనియన్లు పాఠాలు జరగకుండా అడ్డుకోవడం బాధాకరం. ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంది, తప్పు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగానే ఉన్నాం. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదు. ఉన్నత విద్యను కలసికట్టుగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో విద్యార్థి సంఘాలు కూడా భాగస్వాములు కావాలి. మెరుగైన విద్య, కరిక్యులమ్ పై చర్చిద్దాం. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ విసిలను నియమిస్తున్నాం. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీలో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి గారు నాకు అప్పగించారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరం. సమస్యలపై విద్యార్థి సంఘాలతో చర్చించి, పరిష్కరించడానికి విసి నుంచి నావరకు అందరం సిద్ధంగా ఉన్నాం. ఉద్దేశపూర్వకంగా విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా డిగ్రీ కళాశాలల్లో కోర్సులను రూపొందించాల్సిన అవసరం ఉంది, ఇందుకోసం సీరియస్ గా కసరత్తు చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అనేక కోర్టు కేసుల కారణంగా విశ్వవిద్యాలయాల్లో రిక్రూట్ మెంట్ జరగని మాట వాస్తవం. వందరోజుల యాక్షన్ ప్లాన్ తీసుకొని న్యాయపరమైన చిక్కులను తొలగించి, పకడ్బందీ నోటిఫికేషన్ ద్వారా యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు.

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ... ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా విశ్వవిద్యాలయాలకు విసిలను నియమించినందుకు లోకేష్ కు ధన్యావాదాలు. 2019-24 మధ్య వైస్ చాన్సలర్లు యూనివర్సిటీలను వైసిపి పార్టీ కార్యాలయాలుగా మార్చారు. ఎస్ కెడి వర్సిటీ మాజీ విసి రామకృష్ణారెడ్డి నాటి ముఖ్యమంత్రి అండతో కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. కోట్లరూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. వందకంప్యూటర్లు చోరీ అయ్యాయని ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ వాహనాలను రిజిస్ట్రార్, రెక్టార్ విహార యాత్రలకు వాడుకున్నారు. ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా 21 అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించారు. మాజీ విసి కుసుమకుమారి వాటిని ర్యాటిఫై చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేశారని ఆమెను సస్పెండ్ చేశారు. దీనిపై విద్యార్థిసంఘాలు కూడా కోర్టుకు వెళ్లాయి. ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ హేమచంద్రారెడ్డి వత్తిడికి తలొగ్గి 23-8-2022న రిజిస్ట్రార్ ఇంప్లీడ్ పిటిషన్ కు విరుద్ధంగా 21 అసిస్టెంట్ ప్రొఫెసర్లను అసోసియేట్ ప్రొఫెసర్లుగా నియమించారు. రిజర్వేషన్ పాటించకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసిలకు అన్యాయం జరిగింది. యూనివర్సిటీల్లో 2019-24 నడుమ రాజకీయ కార్యకలాపాలు నెరపిన విసిలపై చర్యలు తీసుకోవాలని ఎంఎస్ రాజు కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... ఎస్ కె యూనివర్సిటీ లో టీచింగ్ పోస్టులు 235కి గాను 40 మాత్రమే భర్తీచేశారు, 185 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2014-19 నడుమ ఎస్ కె వర్సిటీలో 4వేల పైచిలుకు అడ్మిషన్లు ఉండగా, ఇప్పుడు 800కి పడిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీకళాశాలల్లో 34శాతం మాత్రమే అడ్మిషన్లు ఉన్నాయి. ఎస్ కె వర్సిటీలో టైమ్ స్కేల్, మినిమమ్ స్కేల్ తో గత 25 ఏళ్లుగా 280మంది పనిచేస్తున్నారు. వారిని రెగ్యులర్ చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

# పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మిస్తున్నాం

**అడ్మిషన్లు పెంచేందుకు వచ్చేఏడాది నుంచి కొత్త కోర్సులు**
**శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్**



అమరావతి, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు లేవు, 2 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి కూటమి ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన వాటిలో అయిదింటికి (చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు), భూములు కేటాయించాం, మరో మూడింటికి (మచిలీపట్నం, కెఆర్ పురం, అనపర్తి)లకు భూములు కేటాయించాల్సి ఉంది. కేంద్రప్రభుత్వంతో చర్చించి రాష్ట్రప్రభుత్వం, ఎంపి లాడ్స్, సిఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తిచేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించే ప్రతిపాదనలపై అసెంబ్లీ సమావేశాల ఏడోరోజు ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్, అయితాబత్తుల ఆనందరావు, మద్దిపాటి వెంకటరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. బి.మఠం నవోదయ స్కూలును తాత్కాలిక భవనాల్లో ప్రారంభించే విషయమై కేంద్ర మంత్రితో మాట్లాడతాం. కోనసీమ హయ్యర్ ఎడ్యుకేషన్ లో వెనుకబడి ఉంది. అందుకే అక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేశాం, త్వరలోనే పూర్తిచేస్తాం. కోనసీమలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసే అంశంపై చర్చిస్తాం. పాలిటెక్నిక్ లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయి. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదు. కోర్సులను రీడిజైన్ చేయాల్సి ఉంది. మార్కెట్ లింక్, ఓరియంటెడ్ కోర్సులను తీసుకురావాల్సి ఉంది. వచ్చే అకడమిక్ ఇయర్ లో లేటెస్ట్ కోర్సులను తీసుకువచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ చెప్పారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ...మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలలో 540మంది కెపాసిటీ ఉండగా, 120మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. ఇక్కడ నూరుశాతం టీచింగ్ స్టాఫ్ ఉన్నారు. సొంత భవనం ఏర్పాటుచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా బ్రహ్మంగారిమఠం మండలంలో నవోదయ స్కూలు మంజూరైంది. అక్కడ ఖాళీగా ఉన్న భవనంలో ఈ సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభిస్తే విద్యార్థులు చదువుకోవడానికి అవకాశమేర్పడుతుందని అన్నారు. అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ... అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అయిదు అసెంబ్లీ నియోజకవర్గాలు కోనసీమ దీవిలో ఉన్నాయి. ఇందులో 3 అసెంబ్లీలు పక్కపక్కనే ఎస్సీ నియోజకవర్గాలు. ఇక్కడ ప్రభుత్వ పాలిటెక్నిక్ లేకపోవడం వల్ల విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేకపోతున్నారు. ఓఎన్ జిసి, గెయిల్, రిలయన్స్ కంపెనీల కార్యకలాపాలు కొనసాగుతున్నారు. విద్యాపరంగా మాది వెనుకబడిన జిల్లా. మొన్ననే డిగ్రీ కళాశాల ఇచ్చారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కూడా మంజూరు చేస్తే యువతకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ... 2024-25లో పాలిటెక్నిక్ కళాశాలల్లో 94శాతం సక్సెస్ రేటు ఉంది. ఇంత మంచి ఫలితాలు వస్తున్న పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లు అనుకున్న స్థాయిలో ఉండటం లేదు. అడ్మిషన్లు పెంచగలిగితే విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.

## కూటమి ప్రభుత్వం వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో

# విప్లవాత్మక మార్పులు

**రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మత్తులు**
**మరో రూ. 104 కోట్లతో నూతన హాస్టళ్ల నిర్మాణం**
**మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



అమరావతి, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు శాసనసభలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. ఈ సంధర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.... విశాఖ జిల్లా పెందుర్తిలో బాలికల కాలేజీ వసతి గృహ నిర్మాణం కోసం రూ.3 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. పెందుర్తిలోని బాలికల వసతి గృహానికి రూ. 8.65 లక్షలతో, బాలుర కాలేజీ వసతి గృహానికి రూ. 13.20 లక్షలతో మరమ్మతులు చేశామని మంత్రి తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 143 కోట్లతో రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతులు చేశామన్నారు. టాయిలెట్ల నిర్మాణానికి ప్రత్యేకంగా రూ. 23 కోట్లు కేటాయించామన్నారు. మరో రూ. 104 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం : కేసీఆర్

**ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని వ్యాఖ్య**
**కార్యకర్తలను అప్రమత్తం చేసి ఓటర్లలో అవగాహన కల్పించాలన్న కేసీఆర్**
**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్న కేసీఆర్**



హైదరాబాద్ సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.

# వచ్చే నెల 10లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## -జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను వచ్చే నెల 10లోపు ఏర్పాటు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాధవరం కమ్యూనిటీ హాలులో శుక్రవారం ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సార్వా వరి పంట కావటంతో తేమ శాతం వల్ల పడుతున్న ఇబ్బందులను పలువురు రైతులు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతు సేవా కేంద్రాలలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతు సేవా కేంద్రం వద్ద నిర్ధారించిన తేమ శాతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారని, దీనిపై ఏమైనా సమస్యలుంటే మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం సరఫరా చేసే గోనెసంచులను ముందుగానే చూసుకుని తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టుకుని, మద్దతు ధర కోసం కొనుగోలు కేంద్రాలోనే అమ్ముకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, గూడెం ఆర్డీఓ కేకే. భాను, తహశీల్దార్ సునీల్, మండల వ్యవసాయాధికారి నారాయణరావు, గ్రామ సర్పంచ్ ముప్పిడి సూర్యకుమారి, కృషి అమృత భారత్ ఎఫ్ పి ఓ చైర్మన్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ వ్యాధి గ్రస్తురాలికి గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి ఆర్థిక సాయం



**పి.గన్నవరం, సెప్టెంబర్ 20 (తెలుగురాష్ట్రం విలేకరి):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన నైనాల జాహ్నవి పుష్ప (17) గత కొంతకాలంగా కొలైడ్ సిస్టు అనే బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ, ఆపరేషన్ నిమిత్తం 10 లక్షల వరకు అవసరమని, వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న జాహ్నవి పరిస్థితిని చూసి గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ సభ్యులు దొమ్మేటి సురేష్ ద్వారా వారి సంస్థ సభ్యులకు తెలియజేయడంతో సభ్యులు స్పందించి వైద్యం నిమిత్తం 30 వేల రూపాయలు, జి.ఎమ్.కె చారుటుబుల్ ట్రస్ట్ నుండి 10 వేల రూపాయలు మొత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ సభ్యులు, జి.ఎమ్.కె చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తుల మీరాకుమార్ చేతుల మీదుగా అందజేశామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టా భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ గోపాలకృష్ణ, గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ, జి.ఎమ్.కె చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల మీరాకుమార్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉబయ రాష్ట్రాల్లో కుల, మత ప్రాంతాలకు అతీతంగా ఆపదలో వున్న నిరుపేదలకు, అనారోగ్యంతో వుండి వైద్యం చేయించుకునే ఆర్థిక స్తొమత లేని అభాగ్యులకు ఆర్థికసహాయం చేస్తూ, ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టిన గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ సభ్యుల సేవాభావాన్ని ప్రశాంసిస్తూ వారిని సేవామూర్తులాగా అభివర్ణించారు.

# ఫార్మసీ ఆఫీసర్ కు ఘన సన్మానం



**కూనవరం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):** కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గురువారం నాడు ప్రపంచ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావును వైద్యాధికారులు, వైద్య సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మసీ కీలకమైందని ఆ భాద్యత లు నిర్వర్తించే ఫార్మసీ ఆఫీసర్ ల సేవలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే రోజున మన ఫార్మసీ ఆఫీసర్ జోగారావును సన్మానించుకోవడం అభినదనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా. తేజ, హెడ్ నర్స్ బొజ్జి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది దుర్గమ్మ, రాజమణి, దేవి ప్రసన్న, రమేష్, రవితేజ, అఖిల్, బాపిరాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులకు సత్కారాలు



**ముమ్మిడివరం, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కర్రివానిరేవు సచివాలయ ఉద్యోగులు ఇటీవల బదిలీపై వెళ్లిన వారికి సర్పంచ్ కాశీ భాగ్యలక్ష్మి జగపతిరావు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. సచివాలయం వ్యవస్థ ఏర్పడ్డ తర్వాత ఉద్యోగులుగా సేవలందించి బదిలీపై వెళ్లిన డిజిటల్ అసిస్టెంట్ జొన్నాడ రవి, వెల్ఫేర్ అసిస్టెంట్ పేరాబత్తుల శివకేశవ, సచివాలయ పోలీస్ విజయలక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్ బలరాం, సర్వేర్ వీరేంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్ విజయ్, ల ను దుస్సాలు వాళ్ళతో మెమొంటో మెమొంటోలు ఇచ్చి సర్పంచ్ కాశీ భాగ్యలక్ష్మి జగపతిరావు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి జగపతిరావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది ఒక ప్రయాణం అన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పడ్డ తర్వాత చిన్న వయసులోనే ఉద్యోగాల సంపాది ఉత్సాహంగా పనిచేసిన వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వరదలు సమయంలోను, కరోనా సమయంలోనే సచివాలయ సిబ్బంది చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేనిదని కాశి జగపతిరావు అన్నారు. అంకితభావంతో ప్రజలకు సేవలు చేసిన ప్రతి ఒక్కరికి గౌరవం ఉంటుందన్నారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి పోతుల సూర్య మాట్లాడుతూ ఉద్యోగికి ఎక్కడైనా బదిలీ తప్పదని మనం చేసే ప్రదేశాన్ని బట్టి ఒక మంచి సేవలు చేయడం బట్టి ప్రజా ప్రతినిధులు మనకు అండగా ఉంటారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కర్రీ వాని రేపు గ్రామ సర్పంచ్ కాశీ భాగ్యలక్ష్మి జగపతిరావు ఉద్యోగులకు అండగా ఉంటూ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ గ్రామంలో మొట్టమొదటిగా ఉద్యోగం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులు వలె పని చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం. వి. సూర్జం, వైసీపీ జిల్లా వికలాంగులు సంఘం అధ్యక్షుడు కాశి వెంకటరమణ,డీలర్ పెన్నాడపెద్దకాపు, వైసీపీ నాయకులు కాశి వాసు, ఏఎన్ఎం నాగలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ కె. సురేంద్ర, శివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స శక్త్ పరివార్ అభియాన్



**పోలవరం, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** పోలవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్ట్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఏపీ ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం స్త్రీలు ఆరోగ్యంగా అంటే కుటుంబం మొత్తం ఆరోగ్యం ఉంటుంది అని మన ప్రధానమంత్రి శ్రీ సరేంద్ర మోడీ సెప్టెంబర్ 17 నుండి నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళలకు బిపి, షుగర్ రక్తపరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు జరుపుతారు. గర్భిణీ మరియు బాలింత మహిళలు పౌష్టికాహారము మీద అవగాహన కల్పించడం క్షయ వ్యాధి లక్షణాలు దానికి తగిన చికిత్స మీద అవగాహన కల్పించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా క్యాంప్ చేయబడినది క్షయ వ్యాధి లక్షణాలు గురించి సూపర్నెంట్ రాంబాబు వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం బరువు కోల్పోవడం తరచూ రాత్రిపూట జ్వరం రావడం కళ్ళల్లో రక్తపు ధారలు పడడం ఈ లక్షణాలు ఉన్న వ్యక్తిని టీబీ వ్యాధిగ్రస్తునిగా అనుమానించి కళ్ళలో పరీక్షలు జరుపబడును. వ్యాధి నిర్ధారణ అయినవారికి మందులు ఉచితంగా అందజేస్తారని పోషక ఆహార నిమిత్తము నెలకి వెయ్యి రూపాయలు చొప్పున ఆరు నెలలు 6000 మరియు 750 రూపాయలు ట్రిబల్ అలవెన్స కలిపి వ్యాధిగ్రస్తునికి 6750 కళ్ళ పరీక్షలో తెలియని ఎడల ఎక్రేస్ ద్వారా నిర్ధారణ చేసి పరీక్షలు ఊపిరితిత్తుల్లో కాకుండా శరీరంలో ఏ అవయవానికి టీబి వచ్చిన దాని పరీక్షలు నిర్వహించి, టీ.బి, ట్రీట్మెంట్లో భాగంగా ఆరు నెలలు మందులు ఉచితంగా అందించబడునని, క్రమం తప్పకుండా ఈ మందులు వాడిన యెడల క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని టీబి సూపర్వైజర్ వి. రాంబాబు అన్నారు. మానసిక వైద్యులు, శ్రీనివాసరావు, చర్మవ్యాధి వైద్యులు అరుణశ్రీ, కంటి పరీక్షలు, వంశీ కిరణ్, చెవి ముక్కు గొంతు వైద్యులు ఎం.సుధీర్, స్థానికులకువైద్య పరీక్షలు చేశారు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం ఇచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు బోరగాం వెంకటలక్ష్మి, కర్రీ బండి నాగరాజు, పాపోలు రత్తయ్య, జనసేన నాయకులు నల్ల రాంబాబు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదివాసీ ఉద్యమానికి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ మద్దతు



**కూనవరం, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం లంబాడీలను ఎస్ టి జాబితా నుండి తొలగించాలని కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్ టి జాబితా నుండి తొలిగించాలని తెలంగాణలో ఆదివాసీలు సాగిస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సంపూర్ణ మద్దతూ ప్రకటిస్తున్నామని, అలాగే ఆదివాసి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యులుగా ఉన్న ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన, విద్యార్థి, మహిళా సంఘాలు బేషరతుగా సంపూర్ణ మద్దతు ప్రకటించి లంబాడీలను యస్ టి జాబితా నుండి తొలగించే నినాదాన్ని బలపరచాలని పిలుపు ఇచ్చారు. 1/70, 3 జి ఓ, ఎస్ టి జాబితా నుండి లంబాడీల తొలగింపు అంశాల ఉద్యమాలు రెండు తెలుగు రాష్ట్రాల ఆదివాసీల ఉమ్మడి ఉద్యమాలని ఈ అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ ఆదివాసీలకు సంపూర్ణ మద్దతుగా ఉంటామని ప్రకటించారు. రాజ్యాంగ విరుద్ధంగా, ఆర్టికల్ 342 మరియు 244 అధికారాలను కాలరాస్తు 1976 ప్రాంతంలో గిరిజనేతరులైన లంబాడిలను ఎస్ టి జాబితాలో కలిపి ఆదివాసీ సమాజ అభివృద్ధికి గండి కొట్టారని, తెలంగాణాలో జరుగుతున్న లంబాడిలను ఎస్ టి జాబితా నుండి తొలిగించాలని చేస్తున్న ఉద్యమనికి ఆంధ్రా ఆదివాసీలు అందరూ సంపూర్ణంగా మద్దతుగా ప్రకటించడం మంచి పరిణామం. ఈ నెల 28న ఛలో భద్రాచలం - ధర్మ యుద్ధానికి ఆదివాసీలు సభను ఆదివాసీలు భారీగా తరలి వచ్చి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ రాజమండ్రి పర్యటన 81వ సంవత్సర వేడుక కరపత్రం ఆవిష్కరణ



**రాజమండ్రి, సెప్టెంబరు26 (తెలుగురాష్ట్రం విలేకరి):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజమండ్రి పర్యటించిన సందర్భాన్ని పురస్కరించుకుని 81 వ సంవత్సర పర్యటన వేడుకలు, ప్రముఖ కవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుక కార్యక్రమం కరపత్రాన్ని సీనియర్ దళిత నాయకుడు, మాజీ కార్పొరేటర్ మొకమాటి సత్యనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. మున్సిపల్ ఆఫీసు ఎదుట ఉన్న అంబెద్కర్ కమ్యూనిటీ హాలులో జరిగిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు. అనంతరం మొకమాటి సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ వైస్రాయ్ కౌన్సిల్ మెంబర్ (కార్మిక శాఖ) హెూదాలో 1944 సెప్టెంబరు 28 వ తేదీన రాజమండ్రి పర్యటించారని, ఇది జిల్లాలోని దళిత గిరిజనులకు ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు. అలాగే ప్రముఖ దళిత కవి గుర్రం జాషువా కోటిలింగాల పేటలో 5 సంవత్సరాలు జీవించారని తెలిపారు. అంబేద్కర్ రాజమండ్రి పర్యాటన వేడుక, జాషువా 130వ జయంతి వేడుకలు గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద ఆదివారం ఉదయం 11 గంటలకు జరుగుతాయని ఆయన చెప్పారు. ఈ వేడుకల్లో జిల్లాలో గల దళిత గిరిజనులు, ప్రజా సంఘాలు, నగర ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని మొకమాటి సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో ప్రముఖ దళిత గిరిజన నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, దారా యేసురత్నం, మర్రి దుర్గా శ్రీనివాస్, చాపల చినరాజు, అజ్జరపు రమేష్, తురకల నిర్మల, పంతగడ పావన పండరీరామ్, పి. హెచ్.వి.వి.ప్రసాద్, సోమాబత్తుల విజయకుమార్, దాసరి మోహన్ రావు, కె.వి బాస్కర్, మోతా నాగలక్ష్మి, రేగుళ్ళ శ్రీధర్, టి.ఎస్.ప్రభాకర్, రఫాయేల్, దియ్యన ఠాగూర్, సిహెచ్ సరస్వతిరావు, వరదా నాగేశ్వరరావు, ఏలేటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్.టి జాబితా నుండి తొలిగించాలి



**కూనవరం, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేఖరి):** లంబాడీలను ఎస్ టి జాబితా నుండి తొలిగించాలని సాగుతున్న ఉద్యమంలో భాగంగా ఇటీవలే ప్రజా ప్రతినిధుల సుప్రీం కోర్ట్ ఇంప్లిడ్ పిటీషన్ లో భద్రాచలం ఎం ఎల్ ఏ తెల్లం వెంకట్రావు, ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ ఎం పి సోయం బాపూరావ్ తో పాటు, ఆంధ్రా ప్రాంతం నుండి సీనియర్ ఆదివాసీ నాయకులు, అడ్వకేట్ ఆత్రం నవీన్ కూడా ఇంప్లిడ్ అయినందుకు అభినందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ చింతూరు డివిజన్ ఛైర్మెన్ జల్లి నరేష్ ఆధ్వర్యంలో చింతూరులో సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్ టి జాబితా నుండి తొలిగించాలని తెలంగాణలో ఆదివాసీలు సాగిస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి, భాగస్వామ్య ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన, విద్యార్థి, మహిళా సంఘాలు బేషరతుగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు. 1/70, 3 జి ఓ, ఎస్ టి జాబితా నుండి లంబాడీల తొలగింపు అంశాలు ఉద్యమాలు రెండు తెలుగు రాష్ట్రాల ఆదివాసీల ఉమ్మడి ఉద్యమాలని ఈ అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ తెలంగాణ ఆదివాసీలకు సంపూర్ణ మద్దతుగా అండగా ఉంటామని అలానే ఐక్య ఉద్యమానికూడా సిద్దమని ప్రకటించారు. సీనియర్ నాయకులు ఆత్రం నవీన్ మాట్లాడుతూ.. పార్టీలు, పాలకులు కలిసి ఆదివాసీల హక్కులను ఆధారంగా, రిజర్వేషన్లను, సంపదను దోచుకునే కుట్రతో.. రాజ్యాంగ విరుద్ధంగా, అర్థకల్ 342 మరియు 244 అధికారాలను కాలరాస్తు 1976 ప్రాంతంలో గిరిజనేతరులైన లంబాడిలను ఎస్ టి జాబితాలో కలిపి ఆదివాసీ సమాజ అభివృద్ధికి గండి కొట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఆదివాసీ సమాజమంతా ఏకమై గత రెండు దశబ్దాలుగా ఉద్యమస్తున్న ప్రభుత్వాలు పట్టించ్చుకోని కారణంగా న్యాయపోరాటానికి పునుకున్నమన్నారు. అలానే తెలంగాణాలో జరుగుతున్న లంబాడిలను ఎస్.టి జాబితా నుండి తొలిగించాలని చేస్తున్న ఉద్యమనికి ఆంధ్రా ఆదివాసీలం సంపూర్ణంగా మద్దతుగా ఉంటామని, ఈ నెల 28న ఛలో భద్రాచలం - ధర్మ యుద్దానికి ఆదివాసీలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యోగ నాయకులు తిమ్మ సాయి, తోడం దేసయ్య, ఏపి ఏజెఏసి డివిజన్ వైస్ ఛైర్మెన్ కారం సాయిబాబు, చింతూరు మండల ఛైర్మెన్ పొడియం రామకృష్ణ, చట్టి ఉప సర్పంచి తుర్రం రాముడు, చింతూరు మండల వైస్ ఛైర్మెన్ కుంజా శ్రీను, జూనియర్ అడ్వొకేట్ ఆసి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 26(తెలుగురాష్ట్రం విలేకరి)**




జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లతో పలు అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ హల్ బొమ్మూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఎంతగానో మేలు చేకూర్చనున్నాయన్నారు. నిత్యావసర సరుకులు, గృహ ఉపకరణాలు, ఔషధాలు , విద్య , స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు , క్రీడా వస్తువులు, రవాణా, హెూటల్ తదితర రంగాలలో నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల కారణంగా సెప్టెంబర్ 22 నుంచి పన్నులు తగ్గుతాయని కలెక్టర్ వివరించారు. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయని అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే మేలును ప్రజలకు వివరించడానికి, అవగాహన కల్పించడానికి సూపర్ జిఎస్టి -సూపర్ సేవింగ్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా దసరా నుండి దీపావళి వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలకి జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా, వాణిజ్య పన్నుల శాఖ నోడల్ డిపార్ట్మెంట్ గా వ్యవహరిస్తుందన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

## -నూతన కమిటీని ప్రకటించిన ఏబీవీపీ విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ

## -నూతన నగర అధ్యక్ష కార్యదర్శులుగా గోపి, జస్వంత్

**నాయుడుపేట, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలో జూనియర్ కళాశాలలో ఏబీవీపీ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ మాట్లాడుతూ క్షణం క్షణం మా కణం కణం.. భరతమాతకే సమర్పణమంటూ రొమ్ము విరిచి గర్జన చేస్తూ నిరంతరం భరతమాత రక్షణ కోసం భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో విద్యార్థుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ జ్ఞానం శీలం ఏకత ప్రత్యేకతలుగా కలిగి ఎంతో మంది సాధారణ విద్యార్థులను సేవా సంఘర్షణ సంస్కారవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకులుగా తీర్చదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అన్నారు. ఏబీవీపీ జాతీయ పునరు వైభవం కోసం స్థాపించబడిన విద్యార్థి సంస్థ. సుదీర్ఘ కాలం పాటు విదేశీయుల పాలనలో మగ్గి అనేకమంది జాతీయ విప్లవ వీరుల త్యాగాలతో, బానిస సంకెళ్లు తెంచుకొని భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ, దేశ విభజన అనే గాయాలతో రక్తమోడుతూ, భారతదేశ సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకుంటుందా లేక మరోసారి పరాయి పాలనలోకి జారుకుంటుందా అనే సందేహాలతో బ్రిటిష్ చదువులతో విదేశీ భావజాలాన్ని పునికి పుచ్చుకున్న మెకాలే మానసిక పుత్రులైన దేశ రాజకీయ నాయకత్వం అభ్యుదయ భావజాలం పేరుతో అవినీతికి పాల్పడడమే గొప్ప గుణం అనుకునే ఉద్యోగ గణం ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని పరిణతి చెందించగలుగుతారా అని అనుమానాలు రేకెత్తుతున్న సమయంలో వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం జరగాలనే లక్ష్యంతో దేశ భక్తులైన దేశం కోసం పరితపించే విద్యార్థులను తయారు చేయడం కోసం మన దేశం ప్రపంచానికి అందించిన జ్ఞానాన్ని భూమికగా చేసుకొని ఇది ప్రస్తుత కాలంలో కూడా కొనసాగాలని జ్ఞానం శీలం ఏకత లు ప్రత్యేకతలుగా కలిగి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్. 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో 5 గురు విద్యార్థులతో ప్రారంభమైంది. ఇంతింతై వటుడింతై అన్నట్లు ఈరోజు ఏబీవీపీ దేశంలోని అన్ని జిల్లాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ప్రవేశించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా పిలవబడుతుంది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా నిరసనలు తెలిపి విద్యార్థి వీపులపై లాఠీలు విరిగిన వేలాది మంది ఏబీవీపీ కార్యకర్తలు జైలు పాలైన వెనకడుగు వేయకుండా ఏబీవీపీ ఉద్యమించింది. ఆనాడు పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్ కు వచ్చే దమ్ము భారతీయులకు ఉందా అని విసిరిన చాలెంజిని స్వీకరించిన ఏబీవీపీ కార్యకర్తలు 10000 మందికి పైగా సొంత డబ్బులతో టికెట్లు కొనుక్కొని ప్రాణాలు పోతాయని తెలిసి తుపాకి గుళ్ళకు భయపడకుండా జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ వెళ్లి లాల్ చౌకపై జాతీయ జెండాను ఎగరవేసిన ఘటన చారిత్రాత్మకం. స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్, అంబేద్కర్ లాంటి జాతీయ నాయకుల యొక్క జయంతి, వర్ధంతిలను నిర్వహించడం ద్వారా నేటి విద్యార్థులలో వారి స్ఫూర్తిని రగిలిస్తూ వారి త్యాగాలను నిరంతరం స్మరించుకుంటుంది. నేటి విద్యార్థి నేటి పౌరుడే అంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో వేలాది మంది విద్యార్థులను కలుపుకొని రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు స్వచ్ఛభారత్ వంటివి నిర్వహిస్తుంది. సూర్యచంద్రులు ఉన్నంత వరకు సుందర్ కాశ్మీర్ మనదే మనదే అంటూ నినదించిన ఏబీవీపీ స్లోగన్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలి. విదేశీ విద్యా విధానం వద్దు, జాతీయ విద్యా విధానం కావాలి అనే డిమాండ్లు ప్రజల ముందు ఉంచడం కోసం ఏబీవీపీ గోడలపై రాసిన రాతలు ఇటీవలే మన కళ్ళ ముందు సాకారం అవుతున్నాయి. వీటితోపాటు విద్యారంగంలో జరుగుతున్న అవినీతి విశ్వవిద్యాలయంలో జరిగిన పేపర్ లీకేజీలు దేశంలో నాలుగు సార్లు జరిగిన ఎంసెట్ పేపర్ లీకేజీ వ్యవహారాలను బయటకు తీసుకువచ్చి ప్రతిభకు పట్టం కట్టడం కోసం ఏబీవీపీ పని చేసింది. ఏబీవీపీ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే నిరంతరం దేశం గురించి ఆలోచించే దేశభక్తి కలిగిన మంచి పౌరులను తయారుచేసి దేశానికి అందించే మ్యాన్ మేకింగ్ మిషన్ అని అన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. నూతన నగర కార్యదర్శిగా జస్వంత్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ తడుకు చందు, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ హరి నారాయణ, నరేంద్ర సాయి, సాయి, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# వర్తకుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వ కృషి

## -ఛాంబర్ ట్రస్ట్ నూతన ప్యానల్ సభ్యులను అభినందిస్తూ ఎమ్మెల్యే వాసు సూచన



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 26(తెలుగురాష్ట్రం విలేకరి) :** వర్తకుల శ్రేయస్సుకోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసరావు (వాసు) అన్నారు. జీఎస్టీ 2.0లో ప్రజలకు ఎంతమేలు చేకూరిందో చూస్తున్నామన్నారు. మందులు ధరలు తగ్గాయని, ఇన్సూరెన్స్ మీద జీఎస్టీ తీసేశారని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయని ఎమ్మెల్యే వాసు అన్నారు. జీఎస్టీ సంస్కరణల వలన నెలవారీ ఖర్చులో ఎంత లాభం చేకూరిందో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ట్రస్ట్ నుండి ది రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎక్స్ అఫిషియో ఉపాధ్యక్షునిగా కనకాల రాజా, నామినేటడ్ ట్రస్టీగా యక్కల వీర నాగేశ్వరరావు, డైరెక్టర్ గా ఎంజి మార్కెట్ అధ్యక్షుడు కాలెపు వెంకట వీరభద్రరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న నేపథ్యంలో వారిని ఎమ్మెల్యే వాసు అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఈ ముగ్గురూ కూడా వ్యాపారస్తుల శ్రేయస్సు కోసం అనునిత్యం కృషిచేస్తూనే ఉన్నారని అన్నారు. ఎన్నుకోవడం అనేది రాజకీయ పార్టీ నుంచి జరిగినప్పటికీ భవిష్యత్తులో కూడా పార్టీలకతీతంగా వర్తకుల శ్రేయస్సుకోసం పనిచేయాలని, వర్తకులు సమస్యతో వస్తే రాజకీయ కోణంతో చూడకుండా వారి శ్రేయస్సుకోసం కృషి చేయాలనీ అన్నారు. ఎమ్మెల్యే వాసు సూచించారు. ది చాంబర్ ఆఫ్ కామర్స్ బల్డింగ్ ట్రస్ట్ లైఫ్ ట్రస్టీల సమావేశం చాంబర్ అధ్యక్షులు తవ్వా సూర్యనారాయణమూర్తి (రాజా), చాంబర్ గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ లతో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నప్పటికే ట్రస్ట్ బోర్డు ఎన్నిక ఆలస్యం అయిందని ఆయన గుర్తుచేసారు. మొత్తానికి నిన్న కొలిక్కి వచ్చి ప్యానల్ సభ్యులను కూడా ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు. ఛాంబర్ అధ్యక్ష కార్యదర్సులకు, అలాగే చాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, జనసేన సిటీ అధ్యక్షుడు వై శ్రీనివాస్, నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, తెలుగు దేశం కుటుంబ సభ్యులకు పేరు పేరునా ఎమ్మెల్యే వాసు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు నమస్కారాలు తెలియజేసారు. ఛాంబర్ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనువిందుగా అలరించిన స్కంద మాత అమ్మవారి అవతారం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 26(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** స్థానిక జె ఎన్ రోడ్డులోని షిరిడీ సాయి మార్గ్ లోని శ్రీ శివకామేశ్వరి పీఠంలో శుక్రవారం కనువిందుగా శ్రీ శివకామేశ్వరి పీఠంలో స్కంద మాత అమ్మవారి అవతారం అలరించింది. రెండవరోజు మంగళవారం కుజ గ్రహ మండపారాధన, సుహాసినీలచే కుంకుమార్చన, వస్త్రాలంకరణ జరిగాయి. మండపాలను అందంగా తీర్చిదిద్దారు. పలువురు మహిళలు పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధనలో భక్తులు, భవాని స్వాములు పాల్గొన్నారు. బుధవారం బుధ గ్రహమండపారాధన, బాలలచే కుంకుమార్చన, వస్త్రాలంకరణ, గురువారం గురుగ్రహమండ పారాధన సుహాసనీలచే కుంకుమార్చన, వస్త్రాలంకరణ, శుక్రవారం గ్రహమండపారాధన, కౌమారీలచే కుంకుమార్చన, వస్త్రాలంకరణ, శనివారం సర్పగ్రహ మండపారాధన, సుహాసనీలచే కుంకుమార్చన, వస్త్రాలంకరణ, ఆదివారం శుక్రగ్రహమండ పారాధన సుహాసీనీలకు కుంకుమార్చన, వస్త్రాలంకరణ. సోమవారం నవగ్రహమండపారాధన, పిల్లలచే సరస్వతి పూజ సరస్వతి హెూమం, పిల్లలకు వస్త్రాలంకరణ. మంగళవారం అష్టమి, శ్రీశ్రీశ్రీ శివకామేశ్వరి కొలువు, దుర్గాష్టమి, లక్షబిల్వార్చన, కుంకుమార్చన, జ్యోతిర్లింగార్చన, సూర్యనమస్కా రములు, అక్టోబరు 1వ తేదీ బుధవారం ఉదయం 8గం.లకు శ్రీ రుద్రాభిషేకం, నవచండీ పారాయణ, చండీ హెూమం, బాల, కౌమారి, సుహాసినీల వ్రతం, పూర్ణాహుతి, మహార్నవమి. 2వ తేదీ గురువారం విజయదశమి నాటి ఉదయం పూర్ణకుంభపూజ గోదానం, అన్న సమారాధన జరుగుతాయి. కావున భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాలు స్వీకరించాలని ఈమని దక్షిణామూర్తి సిద్ధాంతి కోరారు.

# పి 4 సర్వేను వేగవంతం చేయాలి

## -ఎంపీడీవో ముప్పిడి వెంకటేష్




**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పి4 సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో ముప్పిడి వెంకటేష్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ సిబ్బందికి పి4 సర్వేపై శుక్రవారం ఆయన అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చటం జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్నవారిని గుర్తించి వారి పేదరికాన్ని దూరం చేయటమే ఈ పి4 లక్ష్యమని చెప్పారు. పేదలను త్వరితగతిన గుర్తించి వారికి ఆర్థిక చేయూతతో పాటు సాంకేతిక సహకారం అందించాలన్నారు. సచివాలయ సిబ్బందికి కేటాయించిన గృహాలకు సంబంధించిన పూర్తి డేటాను ఆన్ లైన్ చేసి, సర్వేను ఈ నెల 30 లోపు పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

# స్వస్థ నారి ససక్త్ పరివార్ అభియాన్ శిబిరం



**కాట్రేనికోన, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేఖరి):** చెయ్యేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థ నారి ససక్త్ పరివార్ అభియాన్ శిభిరం అనే ఆరోగ్య కార్యక్రమం పంచాయతీ ప్రెసిడెంట్ చెల్లి సురేష్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నడింపల్లి సుబ్బరాజు, త్సవటపల్లి నాగు, మెడికల్ సిబ్బంది లిఖిత మెడికల్ ఆఫీసర్ పిహెచ్ఎన్ జి.రామశేషులు ఎఎన్ఎమ్ సుమలత, పి రత్నమణి, ఎమ్ఎల్ ఎచ్ పి కె. శశితదేవి కె. ముమ్మితల్లి, ఆర్. శ్రీపతి హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది జీతాలను వెంటనే ఇవ్వాలి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 26 (తెలుగురాష్టం విలేకరి):** తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది నిర్వహిస్తున్న ధర్నా శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ఏఐటియూసిఆర్గనైజింగ్ కార్యదర్శి కే. లక్ష్మీనారాయణ నేతృత్వం వహించారు. శానిటేషన్ సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు అందడం లేదని, 50 నెలలుగా పిఎఫ్ జమ కాకపోవడంతో తీవ్రఇబ్బందిపడుతున్నామని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆవేదనను వ్యక్తం చేశారు. సెక్యూరిటీ సిబ్బందికి రూ18,600 జీతం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ రూ11,000 ఇస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది నాగేంద్ర, రవణమ్మ, సురేష్ ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలు అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -హిందూ దేవాలయాలు పరిరక్షణసమితి -తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా వెలుగూరి రవికుమార్, కార్యదర్శిగా పోతుల వెంకటేశ్వరరావు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 26(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** హిందూ దేవాలయాలు, గో సంరక్షణ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా సభ్యులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కలిసికట్టుగా కృషి చేయాలని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి కోరింది. స్థానిక సరస్వతి ఘాట్ లో శుక్రవారం హిందూ దేవాలయాలు పరిరక్షణ తూర్పుగోదావరి జిల్లా సమితి, అనుబంధ దుర్గా శక్తి మహిళా విభాగం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం రవికుమార్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లా, మండల కమిటీలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు జైశ్రీరామ్ రామరాజు, ప్రధాన కార్యదర్శి పిల్లాడి రుద్రయ్య తెలిపారు. హిందూ దేవాలయాలు, గో సంరక్షణకు ప్రతి సభ్యుడు అంకితభావంతో పని చేయాలని, ఆలయాల్లో ఎటువంటి అపచారాలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. అన్నవరం దేవస్థానం విశ్రాంత అర్చకులు ఇంద్రగంటి గోపాలకృష్ణశర్మ మాట్లాడుతూ అన్నవరం దేవస్థానంలో తమ తండ్రి, తాత, అనంతరం తాను కూడా ఆలయంలో పని చేశానని అన్నారు. కమలానంద భారతి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఒక ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తోందని అన్నారు. దేవాలయాలలో ఉన్న ఇబ్బందులపై నూతన కార్యవర్గం సమిష్టి కృషితో ముందు కు వెళ్లాలని ఆయన కోరారు. తూర్పుగోదావరి జిల్లా నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత అన్నవరం దేవస్థానం అర్చకులు ఇంద్రగంటి గోపాలకృష్ణ శర్మ, అధ్యక్షులుగా వెలుగూరి రవికుమార్ కార్యదర్శిగా పోతుల వెంకటేశ్వరరావు, మరో 30 మంది సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యక్షులుగా ఎం. సతీష్ ప్రేమ్, ఆకుల చిరంజీవిరావు ఖండవిల్లి రావణ్, భూరగడ్డ మురళి, ప్రధాన కార్యదర్శిగా కాకర్ల పవన్ కుమార్ శర్మ, పెరుమాళ్ళ పవన్ కుమార్ సెక్రటరీలుగా బమిడి బాబు డి. సాయికృష్ణ బి ప్రదీప్ యాదవ్ సభ్యులుగా సుబ్రహ్మణ్యం జే. నాగులకొండ, సత్తిరాజు, ఎర్రంశెట్టి వీరబాబు టి. రుద్రకంతేశ్వర్, అత్తులూరి కిషోర్, తోట సుబ్బారావు, మరో 30 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెలుగురి రవికుమార్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలు పరిరక్షణకు సభ్యులందరం అంకితభావంతో కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శ్రీ కమలానంద భారతి స్వామి, ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి ఏర్పాటయిందని దానికి అధ్యక్షులుగా కర్నూలు బసవరాజు ను నియమించారని , రాష్ట్ర ఉపాధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శిజై శ్రీ రామరాజు పి. రుద్రయ్య వారి నాయకత్వంలో ముందుకెళ్తామన్నారు. ఈ రోజు తూర్పుగోదావరి జిల్లా కమిటీకి సంబంధించి అధ్యక్ష, కార్యదర్శుల కార్యవర్గ సభ్యుల నియామకానికి సంబంధించి ప్రమాణ స్వీకారం మహెూత్సవంగా దీన్ని నామకరణ చేసి ఈ కార్యక్రమాన్ని జరిపించాం అయితే తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయలు పరిరక్షణ సమితి ఎలా ముందుకు తీసుకెళ్లాలో దీనిమీద ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో ముందుకు వెళ్తాం అని ఆయన అన్నారు. ఎక్కడ దేవాలయాలకు ఇబ్బంది జరిగిన ఏ రకమైన అపచారం జరిగిన మా దృష్టికి తీసుకురావాలని వాటిని సమన్వయంతో సమస్యను పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హిందూ దేవాలయాల పరిరక్షణ అనుబంధ మహిళా విభాగం దుర్గా శక్తి అధ్యక్షురాలుగా శ్రావణి శ్రీ గౌడ కార్యదర్శులుగా దేవా రమణకుమారి, ఎరువ మీనాక్షి రెడ్డి లచే ప్రమాణస్వీకారం చేయించారు. వీరితోపాటు పసలపూడి మహాలక్ష్మి ఏ .కృష్ణవేణి, జి. మాధురి, కె. మహాలక్ష్మి , డి. వరలక్ష్మి , ఎన్. హర్షిని వి. వరలక్ష్మి, పిచ్చుక వనజ, సిరపు రవణమ్మ, తమ్మన గాయత్రి ,కే సూర్య కళ, కే. జయలక్ష్మి, ఎం. సరోజినీ, మరో 15 మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

# అమ్మ వారికి 1008 కిలోల మహా నైవేద్యం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 26(తెలుగురాష్ట్రం విలేకరి):** శ్రీదేవి నవరాత్రులు మహెూత్సవాల సందర్భంగా దేవీచౌక్లోని అమ్మ వారికి ఆదిరెడ్డి కుటుంబ సభ్యులు మహా నైవేద్యం సమర్పించారు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మలు హాజరై అమ్మ వారికి 1008 కేజీల మహా నైవేద్యం సమర్పించి, 1008 మంది ముత్తైదవులకు 1008 దుర్గాదేవి అమ్మ వారి రూపులు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా దీవించాలని అమ్మ వారిని వేడుకున్నారు. ఆదిమూలం రామకృష్ణ, లక్ష్మీ పద్మజ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవి చౌక్ వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, కమిటీ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్, పాక్ జట్ల మధ్య 12 ఫైనల్స్..

## హిస్టరీ తెలిస్తే టీమిండియా ఫ్యాన్స్‌కు బిగ్ షాకే..?

ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, భారత్, పాకిస్తాన్‌లోని క్రికెట్ అభిమానులు సెప్టెంబర్ 28న ఒక కీలక ఫైనల్‌ను చూడనున్నారు. 2025 ఆసియా కప్ టైటిల్ మ్యాచ్‌లో టీమిండియా పాకిస్తాన్‌తో తలపడనుంది. రెండు జట్లు చివరిసారిగా 2017లో జరిగిన ఒక ప్రధాన టోర్నమెంట్‌లో తలపడ్డాయి. ఆ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో పాకిస్తాన్ భారత జట్టుపై ఘన విజయం సాధించింది. ఇప్పుడు, ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి టీమిండియాకు మంచి అవకాశం ఉంది. రెండు జట్ల మధ్య జరిగే ఫైనల్స్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది.





### రెండు జట్లు ఫైనల్స్‌లో 12సార్లు..

1985లో, భారత్, పాకిస్తాన్ మొదటిసారి ఒక ప్రధాన టోర్నమెంట్ ఫైనల్‌లో ఒకదానితో ఒకటి తలపడ్డాయి. భారత జట్టు విజయం సాధించింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా పాకిస్తాన్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. ఆ టోర్నమెంట్ తర్వాత భారత జట్టు, పాకిస్తాన్ ప్రధాన టోర్నమెంట్ ఫైనల్స్‌లో 12 సార్లు ఒకదానితో ఒకటి తలపడ్డాయి.

పాకిస్తాన్ ఎనిమిది సార్లు టైటిల్ గెలుచుకోగా, టీం ఇండియా నాలుగు సార్లు టైటిల్ గెలుచుకుంది. చివరిసారిగా ఈ రెండు జట్ల మధ్య 2017లో టైటిల్ పోరు జరిగింది. ఈ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో పాకిస్తాన్ భారత్‌ను 180 పరుగుల తేడాతో ఓడించింది. ప్రపంచ కప్ ఫైనల్‌లో రెండు జట్లు ఒకసారి తలపడ్డాయి. 2007 టీ20 ప్రపంచ కప్‌లో భారత్, పాకిస్థాన్‌ను ఐదు పరుగుల తేడాతో ఓడించింది.

### ఆసియా కప్ ఫైనల్లో తొలిసారి..

ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ ఎప్పుడూ తలపడలేదు . 41 సంవత్సరాల తర్వాత ఈ రెండు జట్లు ఆసియా కప్ ఫైనల్‌లో తలపడటం ఇదే తొలిసారి. ఇది 17వ ఆసియా కప్ ఎడిషన్. టీం ఇండియా ఇప్పటివరకు ఎనిమిది సార్లు ఆసియా కప్‌ను గెలుచుకుంది.

భారత జట్టు 1984, 1988, 1990-91, 1995, 2010, 2016, 2018, 2023 సంవత్సరాల్లో టైటిల్ గెలుచుకుంది. పాకిస్తాన్ రెండుసార్లు టోర్నమెంట్‌ను గెలుచుకుంది. 2000, 2012లో గెలిచింది. ఆసియా కప్‌లో ఇరు జట్లు ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడాయి. ఈ మ్యాచ్‌లలో భారత జట్టు 10 మ్యాచ్‌లలో విజయం సాధించగా, పాకిస్తాన్ ఆరు మ్యాచ్‌లలో విజయం సాధించింది. రెండు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

# లంకతో రసతవత్తర పోరు

## సూపర్ ఓవర్‌లో భారత్ విజయం

### లంకపై భారత బ్యాటర్ల జోరు.. అభిషేక్, తిలక్ వర్మ అదుర్స్

### 20 ఓవర్లలో 5 వికెట్లకు 202 పరుగుల భారీ స్కోరు చేసిన టీమిండియా




దుబాయి: ఆసియా కప్‌లో భాగంగా శనివారం శ్రీలంకతో జరిగిన సూపర్4 మ్యాచ్ టీమిండియా సూపర్ ఓవర్ లో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగుల భారీ స్కోరును సాధించింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక అదే రేంజ్ లో జవాబునిచ్చింది. ఓపెనర్ పాథుమ్ నిసాంకా (107) శతకంతో చెలరేగగా.. కుశాల్ పెరీరా (58) అర్ధ సెంచరీతో రాణించడంతో లంక కూడా 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 202 పరుగులు చేసింది. దీంతో సూపర్ ఓవర్ అనివార్యమైంది. ఈ సూపర్ ఓవర్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన లంక పరుగులు మాత్రమే చేసి రెండు వికెట్లు కోల్పోయింది. అనంతరం 3 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన తొలి బంతికే మూడు పరుగులు చేసి గెలుపొందింది. దీంతో నిసాంకా సెంచరీ వృథా అయ్యింది. ఇక, ఆదివారం ఫైనల్ పోరులో దాయాది పాకిస్థాన్ జట్టుతో టీమిండియా తలపడనుంది. ఆసియా కప్ 2025లో భాగంగా శ్రీలంకతో జరిగిన నామమాత్రపు సూపర్ 4 మ్యాచ్ లో భారత యువ బ్యాటర్లు అదరగొట్టారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (61) వరుసగా మూడో హాఫ్ సెంచరీతో చెలరేగగా, మిడిలార్డర్ లో సంజూ శాంసన్ (39), తిలక్ వర్మ (49లి) మెరుపులు మెరిపించారు. దీంతో శుక్రవారం దుబాయ్ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన భారత్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ శుభ్ మన్ గిల్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12) కూడా మరోసారి నిరాశపరిచాడు. అయితే, మరో ఎండ్ లో ఉన్న అభిషేక్ శర్మ మాత్రం తన అద్భుతమైన ఫామ్ ను కొనసాగించాడు. లంక బౌలర్లపై ఎదురుదాడికి దిగి కేవలం 31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. భారీ షాట్ కు ప్రయత్నించి అతను ఔటయ్యాక, ఇన్నింగ్స్ ను చక్కదిద్దే బాధ్యతను సంజూ శాంసన్, తిలక్ వర్మ తీసుకున్నారు. ముఖ్యంగా శాంసన్ తనదైన శైలిలో దూకుడుగా ఆడి 23 బంతుల్లో 3 సిక్సర్లు, ఒక ఫోర్ తో 39 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా (2) విఫలమైనప్పటికీ, తిలక్ వర్మ చివరి వరకు క్రీజులో నిలిచాడు. అతనికి చివర్లో అక్షర్ పటేల్ (15 బంతుల్లో 21) చక్కటి సహకారం అందించాడు. తిలక్ వర్మ కేవలం ఒక్క పరుగు తేడాతో హాఫ్ సెంచరీ చేజార్చుకుని 34 బంతుల్లో 49 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ, చరిత్ అసలంక సహా ఐదుగురు బౌలర్లు తలో వికెట్ పడగొట్టారు.అక్షర్ పటేల్ 15 బంతుల్లో ఓ ఫోర్, మరో సిక్స్‌తో 21 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దీంతో భారత్ స్కోరు 202 పరుగులకు చేరింది.

# ఓవర్ యాక్షన్ ఆటగాళ్లపై నిషేధం..

## పాక్ జట్టుకు బిగ్ షాకివ్వనున్న బీసీసీఐ..?

ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారిగా తలపడనున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్‌ను టీమిండియా చిత్తుగా ఓడించింది. ఇప్పుడు, సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు హ్యాట్రిక్ విజయాలు సాధించి తన టైటిల్‌ను కాపాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టైటిల్ పోరుకు ముందు పాకిస్తాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలవచ్చు. అయితే, పాక్ ఇద్దరు ఆటగాళ్లు హారిస్ రౌఫ్, సాహిబ్‌జాదా ఫర్హాన్ నిషేధం ఎదుర్కోవలసి రావొచ్చు. దీనికి ప్రధాన కారణం బయటపడింది.





### రవూఫ్, ఫర్హాన్ లపై ఎందుకు చర్య తీసుకోవచ్చంటే?

ఆసియా కప్ 2025లో టీమిండియాతో జరిగిన మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ వింత చర్యలతో టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహానికి కారణమైంది. దీనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసి మ్యాచ్ రిఫరీకి ఫిర్యాదు చేసింది.

ఈ కేసులో విచారణ సెప్టెంబర్ 26 శుక్రవారం జరుగుతుంది. ఇద్దరు ఆటగాళ్లు దోషులుగా తేలితే, వారిపై తీవ్ర చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఫైనల్ మ్యాచ్ ఆడకుండా కూడా వారిని నిషేధించే అవకాశం ఉంది.

సెప్టెంబర్ 21న దుబాయ్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ సూపర్ ఫోర్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ రెండోసారి తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ హాఫ్ సెంచరీ సాధించిన తర్వాత ఏకే 47 పేల్చుతూ సంబరాలు చేసుకున్నాడు. ఆ తర్వాత పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో విమానాలను నేల కూల్చినట్లు సంజ్ఞ చేశాడు.

బీసీసీఐ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ కు ఫిర్యాదు చేసింది. ఈమెయిల్ తో పాటు హారిస్ రౌఫ్, సాహిబ్జాదా ఫర్హాన్ ల వీడియోలను కూడా పంపారు. ఈ సందర్భంగా, పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ ఏకే 47లా వేడుకను వివరించాడు.

### సాహిబ్జాదా ఫర్హాన్ ఏం అన్నారు?

తన తుపాకీ వేడుక గురించి ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇది కేవలం వేడుక క్షణం మాత్రమే అని అన్నాడు. "నేను హాఫ్ సెంచరీ కొట్టిన తర్వాత పెద్దగా జరుపుకోను, కానీ అకస్మాత్తుగా ఈ రోజు జరుపుకోవాలని నాకు అనిపించింది. నేను అలాగే చేశాను. ప్రజలు దానిని ఎలా తీసుకుంటారో నాకు తెలియదు.

నేను అది పట్టించుకోను" అంటూ చెప్పుకొచ్చాడు. ఇంతలో, ఫర్హాన్ ఉద్దేశపూర్వకంగా ఇలా చేశాడని, తనకు ఎటువంటి విచారం లేదని ఇప్పటికే పేర్కొన్నాడని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. "మేం పూర్తి పత్రాన్ని సిద్ధం చేసి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌కు పంపాం." %ూజదీ% ఫిర్యాదు తర్వాత , సూర్యకుమార్ యాదవ్ విచారణ సెప్టెంబర్ 25న %×జజ% ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ముందు జరిగింది. నివేదికల ప్రకారం, రిఫరీ సెప్టెంబర్ 26న తన తుది నిర్ణయాన్ని వెలువరించనున్నాడు. ఈ నిర్ణయం భారత కెప్టెన్‌కు వ్యతిరేకంగా జరిగితే , అతనికి హెచ్చరిక లేదా అతని మ్యాచ్ ఫీజులో ఒక శాతం జరిమానా విధించవచ్చు.

# 41 ఏళ్ల ఆసియా కప్ హిస్టరీలో తొలిసారి.. అదేంటంటే?

ఆసియా కప్ 2025 ఫైనల్ క్రికెట్ అభిమానుల కల నిజమైంది. భారత్, పాకిస్తాన్ జట్లు మరోసారి తలపడనున్నాయి. ఈ ఎడిషన్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడటం ఇది మూడోసారి. గ్రూప్ దశ, సూపర్ ఫోర్ తర్వాత ఇప్పుడు ఫైనల్ పోరులో ఇరుజట్లు తలపడనున్నాయి. ఇది ఆసియా కప్ చరిత్రను మారుస్తుంది. ఈసారి, ఈ టోర్నమెంట్‌లో ఇంతకు ముందెన్నడూ చూడని దృశ్యం కనిపిస్తుంది.



### ఆసియా కప్ చరిత్రను మార్చిన భారత్ - పాకిస్తాన్ జట్లు..

సూపర్ 4 లో అద్భుతమైన ప్రదర్శనతో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు పాకిస్తాన్ కూడా బంగ్లాదేశ్‌పై విజయంతో ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఆసియా కప్ చరిత్రలో భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌లో తలపడటం ఇదే తొలిసారి. టోర్నమెంట్ ఉత్కంఠను తారాస్థాయికి చేర్చాయి. 1984లో టోర్నమెంట్ ప్రారంభమైనప్పటికీ, ఈ రెండు జట్లు ఎప్పుడూ ఫైనల్‌లో తలపడలేదు. కానీ, ఈసారి ఆ నిరీక్షణ ముగియబోతోంది.

ఇది 17వ ఆసియా కప్ ఎడిషన్. గతంలో, 16 ఎడిషన్లలో ఇలాంటి ఫైనల్ ఎప్పుడూ చూడలేదు. రెండు జట్ల మధ్య ఈ చారిత్రాత్మక మ్యాచ్ సెప్టెంబర్ 28 న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. టీం ఇండియా తన తొమ్మిదవ టైటిల్ కోసం చూస్తోంది. భారత జట్టు 1984, 1988, 1990-91, 1995, 2010, 2016, 2018, 2023లో టైటిల్ గెలుచుకుంది. ఇంతలో, పాకిస్తాన్ రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. పాకిస్తాన్ 2000, 2012లో టోర్నమెంట్‌ను గెలుచుకుంది.

### ఆసియా కప్ 2025లో ఇరుజట్ల ప్రయాణం..

ఇప్పటివరకు ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు టీం ఇండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. గ్రూప్ దశలో భారత్ యుఎఇ , పాకిస్తాన్, ఒమన్‌లను ఓడించి సూపర్ ఫోర్‌కు చేరుకుంది . మరోవైపు, పాకిస్తాన్ గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిపోయి యుఎఇ, ఒమన్‌లను ఓడించి సూపర్ ఫోర్‌కు చేరుకుంది. ఆ తర్వాత సూపర్ ఫోర్‌లో భారత జట్టు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. శ్రీలంక, బంగ్లాదేశ్‌లను ఓడించి పాకిస్తాన్ ఇప్పుడు ఫైనల్‌లో తన స్థానాన్ని భద్రపరచుకుంది.

# సూర్యకుమార్‌పై పీసీబీ ఫిర్యాదు.. రంగంలోకి ఐసీసీ.. ఆసియా కప్ ఫైనల్ నుంచి ఔట్..?

ఆదివారం భారత్, పాకిస్తాన్ మధ్య ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే, ఆ మ్యాచ్ కు ముందే టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పై వచ్చిన ఆరోపణల విచారణ పూర్తయింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఫిర్యాదు తర్వాత ICC ఈ ప్రక్రియను ప్రారంభించింది. వాస్తవానికి, సెప్టెంబర్ 14న ఆసియా కప్ లో పాకిస్థాన్ పై విజయం సాధించిన తర్వాత, సూర్యకుమార్ ఈ మ్యాచ్ ను ఆపరేషన్ సిందూర్ లో భాగమైన భారత సాయుధ దళాలకు, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు అంకితం చేసిన సంగతి తెలిసిందే. దీని కారణంగా PCB దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిని "రాజకీయ ప్రకటన" అని పేర్కొంది. దీనిపై కూడా ఫిర్యాదు చేసింది.

ఈ విషయం చివరకు విచారణకు వచ్చింది. మొత్తం విషయం విన్న తర్వాత, మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ సూర్యకుమార్ యాదవ్‌కు అధికారిక హెచ్చరిక జారీ చేశారు. విచారణకు భారత కెప్టెన్‌తో పాటు BCCI COO హేమాంగ్ అమీన్, క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్ సుమిత్ మల్లాపుర్కర్ హాజరయ్యారు. సూర్యకుమార్ ప్రకటన ఆట ఇమేజ్‌ను ప్రభావితం చేయవచ్చు. కానీ, అది తీవ్రమైన నేరం వర్గంలోకి రాదని రిచర్డ్‌సన్ BCCIకి పంపిన ఇమెయిల్‌లో తెలిపారు.

సీసీ నిబంధనల ప్రకారం, ఈ సంఘటన లెవల్ 1 ఉల్లంఘనగా పరిగణిస్తున్నారు. ఈ స్థాయిని ఉల్లంఘించినందుకు ఏ ఆటగాడిపై నిషేధం లేదు. అయితే, ఆటగాడికి మ్యాచ్ ఫీజు జరిమానా విధించవచ్చు లేదా డీమెరిట్ పాయింట్లు పొందవచ్చు. కాబట్టి, ఇప్పుడు శుభవార్త ఏమిటంటే ఈ చర్య సూర్యకుమార్ ఫైనల్ మ్యాచ్‌లో ఆడే అవకాశాలపై ఎటువంటి ప్రభావం చూపదు.



2025 ఆసియా కప్ ఫైనల్‌కు భారత జట్టు ఇప్పటికే అర్హత సాధించింది. టైటిల్ కోసం జరిగే ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28 ఆదివారం దుబాయ్‌లో జరుగుతుంది. ఇప్పుడు భారత్ మరోసారి ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. టీమ్ ఇండియాకు ఓదార్పునిచ్చే విషయం ఏమిటంటే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడు.

టోర్నమెంట్ అంతటా భారత జట్టు అద్భుతమైన ఫామ్‌లో ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అందుబాటులో ఉండటం జట్టు ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. ఈ వివాదం ఫైనల్ మ్యాచ్‌కు ముందు జట్టును దృష్టి మరల్చివేస్తుందనే భయం ఉంది. కానీ, ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత, సూర్యకుమార్ యాదవ్ జట్టులో ఉండటంతో బీసీసీఐ కూడా ఊపిరి పీల్చుకుంది. ఇప్పుడు, సూర్యకుమార్ ఎటువంటి పరిమితులు లేకుండా మైదానంలో ఉంటాడు. టీం ఇండియా టైటిల్ గెలవడానికి కృషి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# మట్టి రేసింగ్‌తో జాకీ



'వినూత్నమైన కథతో తెరకెక్కుతున్న 'జాకీ' చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉంటాయి. మధురైలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ఈ గోట్‌ఫైట్ చుట్టూ అల్లుకున్న కథతో దీన్ని తెరకెక్కించాం. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు. అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ సినిమా ఉంటుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సంస్కృతీ సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నాను. సహజ సిద్ధంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీదీ తెలుసుకొని జాగ్రత్తగా షట్ చేశాం' అని దర్శకుడు ప్రగభల్ చెప్పారు. యువన్‌కృష్ణ, రిధాన్ కృష్ణన్, అమ్ము అభిరామి, మధుసూధనరావు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచన-దర్శకత్వం డాక్టర్ ప్రగభల్, నిర్మాత ప్రేమ కృష్ణదాస్, సి.దేవదాస్, సినిమాటోగ్రఫీ ఉదయకుమార్, సంగీతం సక్తి బాలాజీ, ఆర్ట్ డైరెక్షన్ సి.ఉదయకుమార్, సౌండ్ రాజా కృష్ణన్, ఫైట్ మాస్టర్ జాకీ ప్రభు. భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన 'మడ్డీ' చిత్రం ఘన విజయం సాధించింది. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డాక్టర్ ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాకీ'. పీకే7 స్టూడియోస్ సమర్పణలో డైరెక్టర్ ప్రగభల్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్‌లుక్ ఆసక్తికరంగా ఉంది.

# బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి



'ఏపి అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగ్యంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లా డారు. వివాదాలకు దూరంగా ఉండే చిరంజీవి ఎప్పుడూ వాటిపై స్పందించ లేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాం. బాలకృష్ణ కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలై నప్పుడు అండగా నిలుచుందీ, ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే. ఆ విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ చట్టసభల్లో సైతం చిరంజీవి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు' అని అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఒక ప్రకటనలో విమర్శిం చారు.

# దర్శకుడు వీర శంకర్‌కు సత్కారం



ప్రముఖ సినీ రచయిత, నిర్మాత, దర్శకుడు వీరశంకర్ అమరా వతిలోని రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయా నికి వచ్చారు. పలువురు సినీ ప్రముఖులను వీరశంకర్ కలిసి మాట్లాడారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్..గైబువల్లి, ఎపి సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంట్‌బిలిటి, ట్రాన్స్‌పెరెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ జి.శ్రీకాంత్, ఎడుక్‌లో వ్యవస్థాపక సిఇఒ శ్రీనివాస ముద్దలాపురం, హిందీ ప్రతినిధులు శివ, ఇంతియాజ్‌లు కలిసి అభినందించారు. తెలుగు సినిమాలన్నీ హిందీలో డబ్బింగ్ చేయించటం ద్వారా దక్షిణాదితోపాటుగా బాలీవుడ్ సినిమాల బరిలో నిలిచే అవకాశం ఉందనీ, ఇక్కడి కళాకారులకు మరిన్ని సినీరంగంలో అవకాశాలు వస్తాయని ప్రతినిధులు వివరించారు. ఆ దిశగా కృషి చేస్తామని వీరశంకర్ తెలిపారు.

# సమాజానికి మంచి సందేశం... వినయ్ తేజ్



'సమాజంలో అందరూ సమానమే. ఒకరు ఎక్కువ కాదు. మరొకరు తక్కువా కాదు. మనిషితత్వం, మానవీయ విలువలు, మనిషిని మనిషిగా గుర్తించే స్వభావం ప్రతి ఒక్కరిలోనూ ఉండాలి. అలా లేకపోతే జంతువులకు, మనషులకు మధ్య తేడా ఉండదు. సమాజంలోని అంతరాలకు అద్దంపట్టేలా మా 'చౌదరి గారి అమ్మాయి' సినిమా ఉంటుంది. ఖచ్చితంగా సమాజానికి మంచి సందేశం ఇచ్చే సినిమా ఉంటుందని నమ్ముతున్నాం' అని కథా నాయకుడు వినయ్ తేజ్ అన్నారు. ఎల్లో టకోమా ప్రొడక్షన్ బ్యానర్‌లో ఎడ్‌కాన్ ఫ్లస్ సంస్థ నిర్మించిన సినిమా 'చౌదరి గారి అమ్మాయి'. రిషిత కథానాయిక. సిద్ధార్థ వర్మ కాకాని దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రీపొడక్షన్‌లో ఈ సినిమా పనులు కొనసాగుతున్నాయి.

# అందరూ నా బాడీ చూశారే తప్ప... నా మనను చూడలేదు.. అమీషా పటేల్



**తన పెళ్లిపై స్పందించిన నటి అమీషా పటేల్**
**తాను డేటింగ్ చేసిన వారిలో నిజాయతీ లోపించిందని వెల్లడి**
**సరైన వ్యక్తి దొరికితే పెళ్లి చేసుకుని, పిల్లల్ని కనాలని ఉందన్న అమీషా**

తెలుగు ప్రేక్షకులకు 'బద్రి', 'నాని' చిత్రాలతో సుపరిచితురాలైన సీనియర్ బాలీవుడ్ నటి అమీషా పటేల్, 50 ఏళ్ల వయసులోనూ తాను ఒంటరిగా ఉండటానికి గల కారణాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను ఇప్పటివరకు పెళ్లి చేసుకోకపోవడానికి గల కారణాలను ఆమె తొలిసారిగా వివరించారు.

గతంలో తాను చాలా మందితో డేటింగ్ చేశానని, అయితే వారిలో ఎవరి దగ్గరా నిజాయతీ కనిపించలేదని అమీషా పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. "నా జీవితంలో చాలా మందితో ప్రేమాయణం నడిపాను. కానీ ఎవరూ నన్ను మనస్ఫూర్తిగా అర్థం చేసుకోలేదు. అందరూ నన్ను ఒక స్త్రీగా నా శరీరాన్ని మాత్రమే చూశారు. నా ఆలోచనలకు, నిర్ణయాలకు గౌరవం ఇవ్వలేదు" అని ఆమె తెలిపారు. నా మనసును అర్థం చేసుకునే వ్యక్తి కోసం ఎదురుచూశానని, అందుకే సంబంధాలు పెళ్లి వరకు వెళ్లలేదని స్పష్టం చేశారు.

అయితే, తనకు ఇప్పటికీ పెళ్లి చేసుకోవాలనే కోరిక ఉందని అమీషా అన్నారు. "నాకు పెళ్లిపై నమ్మకం పోలేదు. సరైన వ్యక్తి దొరికితే తప్పకుండా మూడు ముళ్లు వేయించుకుంటాను. పిల్లల్ని కని, కుటుంబాన్ని ప్రారంభించాలని ఉంది" అంటూ తన మనసులోని మాటను బయటపెట్టారు. ప్రస్తుతం అమీషా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె ప్రస్తుతం బాలీవుడ్‌లో రెండు చిత్రాలతో బిజీగా ఉన్నారు.

# అవతార్-3 ట్రైలర్ అదిరింది..



ఇంటర్నెట్: దర్శకుడు జేమ్స్ కామెరూన్ అద్భుత సృష్టి 'అవతార్' మూడవ భాగం ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. బాక్సాఫీస్ వద్ద ఖచ్చితంగా హిట్ అవుతుందని అనిపించేలా ట్రైలర్ ఆకట్టుకుంది. అవతార్: ఫైర్ అండ్ యాష్ పేరుతో చిత్రీకరించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 19న విడుదల కానుంది. ట్రైలర్ లో అగ్నిపర్వతం పక్కన ఉన్న యాష్ గ్రామంలోని గిరిజన ప్రజలను కామెరూన్ పరిచయం చేసాడు. ఈ చిత్రంలో పయకాన్ అనే తిమింగలం కూడా ఉంది. మొదటి రెండు భాగాలలో ఉన్నట్లే మూడో భాగంలో కూడా పోరాట సన్నివేశాలు అబ్బురపరిచాయి. పాత పాత్రలతో పాటు మూడవ భాగంలో కొన్ని కొత్తవి ఉన్నాయి.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339